# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 308 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 22-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'



వైద్యులు నిరంతరం అప్‌డేట్ కావాలి

## ఇక సిద్ధం కండి, పార్టీ నేతలకు కేటీఆర్ కీలక పిలుపు..!!



2014 నాటికి తెలంగాణ అప్పు రూ. 72 వేల కోట్లుగా ఉంది

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి హత్య... ఏడుగురి అరెస్టు



స్పందించిన బంగ్లాదేశ్ యూనస్ ప్రభుత్వం

రాపిడ్ యాక్షన్ బెటాలియన్ అరెస్టు చేసిందన్న ప్రభుత్వం

## గువాహటిలో అతిపెద్ద టెర్మినల్‌ని ప్రారంభించిన ప్రధాని మోదీ




ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్ల) ప్రయాణికులకు సేవలందిస్తుంది.

# చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతే

- కిరాయి గ్యాంగ్‌లపై చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతేనన్న పవన్
- అవసరమైతే యోగి ఆదిత్యనాథ్ తరహా విధానాలు అమలు చేస్తామని స్పష్టీకరణ
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్




అమరావతి: వైసీపీ అధినేత జగన్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని వారు ఇప్పుడు మళ్లీ వస్తామంటూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. కిరాయి గ్యాంగ్‌లపై రాజకీయంగా చర్యలు తీసుకుంటే, అప్పుడు జగన్ ఎక్కడుంటారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అవసరమైతే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మిగతా.. 2లో




## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

- గొప్ప నాయకులకు కులాలను ఆపాదించవద్దు
- పొట్టి శ్రీరాములును ఒక కులానికి పరిమితం చేయడంపై ఆవేదన
- ఉభయగోదావరి జిల్లాల్లో అమరజీవి జలధార ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రూ.3,050 కోట్ల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకం
- బూర్గుల, పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకున్న ఉపముఖ్యమంత్రి

## చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృద్ధికి బాటలు వేస్తాయి




అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం

పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి

త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

అమరావతి: చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. మిగతా.. 2లో



## బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

### ప్రజా సేవకు అంకితమవుతానని వ్యాఖ్య

- తెలంగాణ బీజేపీలో చేరిన సీనియర్ నటి ఆమని
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- మోదీ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన్న ఆమని

# 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ సీరియస్!

- సర్పంచ్ ఎన్నికలు..
- రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష
- సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్
- భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం



హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు దాదాపు విజయం సాధించారు. అయితే, పంచాయతీ ఎన్నికలపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మిగతా.. 2లో

# ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..



- నేడు తెలంగాణ భవన్ కు బీఆర్ఎస్ అధినేత!
- సాగునీటి హక్కుల కోసం కేసీఆర్ సమరశంఖం
- నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్ష, కార్యవర్గ సంయుక్త భేటీ

హైదరాబాద్: ఎన్నికల్లో ఓటమి తర్వాత ఫాంహౌస్‌కే పరిమితమైన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తున్నారు. చాలా రోజుల విరామం తర్వాత ఆయన రేపు (ఆదివారం) తెలంగాణ భవన్‌కు రానున్నారు. రాష్ట్ర సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్షం, మిగతా.. 2లో

## మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయి

### బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారులను కాపాడుతోంది

- బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ.. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు
- అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేకపోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ మిగతా.. 2లో

# కమ్మేసిన మంచు దుప్పటి.. చిమ్మచీకట్లలోనే ఢిల్లీ

- ఉత్తర భారతంపై పొగమంచు దుప్పటి కమ్మేసుకుంది
- ఊపిరి సైతం పీల్చుకోలేని స్థితిలో ఢిల్లీ ప్రజలు
- రెడ్ అలర్ట్ నుంచి ఆరెంజ్ అలర్ట్‌కు
- ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో.. రహదారుల్లో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి



ఢిల్లీ: ఉత్తర భారతంపై పొగమంచు దుప్పటి కమ్మేసుకుంది. దేశ రాజధాని సహా పంజాబ్, హర్యానా, ఇటు ఉత్తర్‌ప్రదేశ్, ఈశాన్య మధ్యప్రదేశ్ సహా బిహార్ రాష్ట్రాలపై ప్రభావం చూపెడుతోంది. ఢిల్లీలో శనివారం తెల్లవారు ఝామున మిగతా.. 2లో



## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది - సోనియా గాంధీ

- బలహీనపరిచేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్ది కాలంగా అనేక ప్రయత్నాలు చేసింది
- మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసింది
- గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర

# 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ సీరియస్!

మొదటి పేజి తరువాయి

వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలకు పీసీసీ క్లాస్ ఇచ్చినట్టు తెలిసింది. 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఎన్నికల సందర్భంగా రెబల్స్‌ను బుజ్జగించకపోవడం.. సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్ అయినట్టు తెలిసింది. కాగా, భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు.. ఎల్లుండి మధ్యాహ్నం పీసీసీ ఛీఫ్, మంత్రులతో సీఎం లంచ్ మీటింగ్ ఉండనుంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలను నేతలు విశ్లేషించుకోనున్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

### హస్తం జోరు..

ఇదిలా ఉండగా.. తెలంగాణలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా.. ఒక్క సిద్దిపేట జిల్లా మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. తుది లెక్కల ప్రకారం కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. మూడో విడతలో అత్యధికంగా 85.77 శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతలు కలిపి రాష్ట్ర సగటు పోలింగ్ 85.30 శాతంగా నమోదైంది.

# ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది. ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన ప్రజా ఉద్యమంపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 45 టీఎంసీలకే అంగీకరించి తెలంగాణకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ విషయంపై మౌనంగా ఉన్నారని కేసీఆర్ ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. మరోవైపు, పార్టీ ప్రక్షాళన, సంస్థాగత బలోపేతంపైనా కేసీఆర్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. చాలాకాలం తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు వస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# కమ్మేసిన మంచు దుప్పటి.. చిమ్మచీకట్లలోనే ఢిల్లీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలో శనివారం తెల్లవారు ఝామున 8గం. సమయంలోనూ చిమ్మచీకట్లు నెలకొన్నాయి. అతి సమీపంలోని వాహనాలు సైతం కనిపించని పరిస్థితి కనిపించింది. వాయు కాలుష్యానికి పొగమంచు తోడు కావడంతో ఊపిరి సైతం పీల్చుకోలేని స్థితిలో ఢిల్లీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రెడ్ అలర్ట్ నుంచి ఆరెంజ్ అలర్ట్‌కు మార్చింది వాతావరణ శాఖ. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితులు రోజంతా నెలకొంటాయని నగర వాసులను హెచ్చరిస్తోంది. మరోవైపు.. యూపీ, పంజాబ్, ఉత్తరాఖండ్‌లలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను కంటిన్యూ చేస్తోంది. రాజధానిలో శనివారం ఉదయం 7గం. సమయంలో ప్రగతి మైదాన్ భైవర్ మార్గ్ వద్ద ఏక్యూఐ 433గా రికార్డు కావడం గమనార్హం. ఐటీవోలో 439, ఆనంద్ విహార్‌లో 423, జహంగీర్‌పూరీలో 420, నెహ్రూ నగర్‌లో 418, వాజిర్‌పూర్‌లో 417, పంజాబీ బాగ్‌లో 423, రోహిణిలో 407గా ఏఐక్యూ నమోదు అయ్యింది. ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ మొత్తంగా 380గా ఉండి 'వెరీ పూర్' కేటగిరీలో కొనసాగుతోంది. పొగమంచు కారణంగా రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో.. రహదారుల్లో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. అలాగే రాజధాని రీజియన్ నుంచి 30 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్నింటిని రీషెడ్యూల్ చేసే యోచనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంచువల్ల ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాలు రద్దు అయ్యాయి. మరికొన్ని ఆలస్యంగా నడుస్తాయని ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ప్రయాణికులను అసౌకర్యానికి గురి చేయొద్దని.. విమాన ప్రయాణాల అంతరాయాల విషయంలో తగిన మార్గదర్శకాలు పాటించాలని ఇటు పౌర విమానయాన శాఖ.. అటు డీజీసీఏ ఎయిర్‌లైన్స్‌లకు హెచ్చరికలు జారీ చేశాయి.

# మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయి

మొదటి పేజి తరువాయి

ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు. మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చర్యలు తీసుకుంటే జగన్ అడ్రస్ గల్లంతే

మొదటి పేజి తరువాయి

అవసరమైతే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహా విధానాలు అవలంబించడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జగన్‌పై విమర్శలు గుప్పించారు. "విదేశాల్లో కూర్చుని మాట్లాడేవారిని, ఇక్కడుండి మేమొస్తే అంటూ బెదిరించే వారిని ఏం చేయాలి?" అని పవన్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరించిందని, చిన్న వయసులోనే పిల్లల మనసుల్లో కులాల పేరుతో విషబీజాలు నాటడం సమాజాన్ని వెనక్కి నెట్టడమేనని విమర్శించారు. తాను ప్రజల మధ్య ఉండే వ్యక్తినని, ఇంట్లో కూర్చుని రాజకీయాలు చేయనని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక సూచనలను స్వాగతిస్తుందని, అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోదని పవన్ కల్యాణ్ తెలిపారు.

# చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి

మొదటి పేజి తరువాయి,

'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు. రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

తాళ్లపాలెం: ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఏపీని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం" "మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## నాంపల్లిలో కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుమలగిరి, మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసుల విచారణలో భాగంగా ఆయన వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు, రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదైనవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో న్యాయమూర్తి ఎదుట రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ ప్రక్రియ పూర్తయింది. ముఖ్యమంత్రి హాజరు కావడంతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్య ప్రజలను కోర్టు హాలు సమీపంలోకి అనుమతించలేదు.

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు.. రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది: కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్య

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు. అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు.

## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు: డీకే శివకుమార్

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన నాయకత్వ పోరు మరోసారి బహిర్గతమైంది. సరైన సమయంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, తనను ఢిల్లీకి పిలుస్తామని పార్టీ అధిష్ఠానం తెలిపిందని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం వెల్లడించారు. ఈ పరిణామంతో సీఎం మార్పుపై జరుగుతున్న చర్చకు మరింత బలం చేకూరినట్లయింది. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల తర్వాత అధిష్ఠానంతో సమావేశం ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు శివకుమార్ స్పందించారు. "ఎప్పుడు ఢిల్లీ వెళ్లాలో మా ఇద్దరికీ హైకమాండ్ ఫోన్‌లో తెలియజేసింది. పిలుపు వచ్చినప్పుడు మేమిద్దరం కలిసి వెళతాం.

## మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది: సజ్జల

అమరావతి: వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు. జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు.

## 'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'

కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా? అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరాఉ. రాష్ట్ర అభివ ృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని మహేష్‌గౌడ్ మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలను నెరవేర్చామన్నారు మహేష్‌గౌడ్.

## వైద్యులు నిరంతరం అప్‌డేట్ కావాలి

వైద్యుడు ప్రతి రోజు తనను తాను అప్‌డేట్ చేసుకోవాలని.. అప్పుడే ఉత్తమ వైద్యులుగా మారతారని ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ హొటల్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన సీఎంఈ సెమినార్‌కు హాజరై మాట్లాడారు. వైద్యుడు నిరంతర విద్యార్థి అన్నారు. నిరంతర వైద్య విద్య అనే అంశంపై మాట్లాడడానికి మీ ముదుకు రావడం ఆనం దంగా ఉందన్నారు. వైద్యం, భోధన గొప్ప వ ృత్తులని అన్నా రు. వైద్యం అంటే స్వస్థ పర్చడం, బోధించడం, ఓదార్చడం , సేవ చేయడం అని అన్నారు.

## గువాహటిలో అతిపెద్ద టెర్మినల్‌ని ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతి లోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్కిడ్' అనే కాన్సెప్ట్ తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. 1.4 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (శనివారం) గౌహతిలోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్కిడ్' అనే కాన్సెప్ట్ తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొట్టమొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది (13.1 మిలియన్లు) ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. కాంగ్రెస్ నాయకుడు గోపీనాథ్ బార్డోలోయ్ కు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం భారతరత్నను ప్రధానం చేసింది. లక్ష దేశీయ మొక్కలతో కూడిన 'స్కై ఫారెస్ట్' ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తుంది. డీజీయాత్ర సౌకర్యం, ఫుల్ - బాడీ స్కానర్లు, అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ ఆగ్నేయ ఆసియాకు గేట్ వేగా, ఈశాన్య భారత్ కి ఏవియేషన్ హబ్ గా ఉండలానే లక్ష్యంతో నిర్మించినట్లు తెలుస్తుంది.

## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది

ఇంటర్నెట్ డెస్క్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్ది కాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందన్నారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. 20ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారిన వారి జీవితాలకు ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ ఇచ్చిందన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరు తొలగించడమే కాకుండా పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియా గాంధీ దుయ్యబట్టారు. ఎటువంటి చర్చ లేకుండా, ఎవర్నీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియా గాంధీ పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి హత్య... ఏడుగురి అరెస్టు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో 27 ఏళ్ల హిందూ యువకుడు దీపూ చంద్రదాస్ హత్య కేసులో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. ఆందోళనకారులు దీపూను తీవ్రంగా కొట్టి చంపిన నేపథ్యంలో ఈ ఘటనపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువత్తాయి. దీంతో తాత్కాలిక యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది. తమ ప్రభుత్వ హయాంలో మూకదాడులకు చోటు లేదని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు పేర్కొన్నారు. దీపూను హత్య చేసిన నిందితులకు కఠిన శిక్ష విధిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో జరుగుతున్న అల్లర్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ దర్యాప్తు చేస్తోందని అన్నారు. ప్రజలంతా సంయమనం పాటించి, మూక దాడులకు, హింసకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. దీపూ హంతకులను బంగ్లాదేశ్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ అరెస్టు చేసింది. అరెస్టైన వారిలో లిమోన్ సర్కార్, తారెక్ హొస్సేన్, మానిక్ మియా, ఇర్షాద్ అలీ, నిజుముద్దీన్, అలోమ్‌గిర్ హొస్సేన్, మీర్జా హొస్సేన్ అకోన్ ఉన్నారు. ఈ దుర్ఘటన మైమెన్‌సింగ్ జిల్లాలోని వాలుకా ప్రాంతంలో చోటుచేసుకుంది. ఇక్కడే దీపూ చంద్ర దాస్ హత్యకు గురయ్యాడు.

## ఇక సిద్ధం కండి, పార్టీ నేతలకు కేటీఆర్ కీలక పిలుపు..!!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పంచాయితీ ఎన్నికలు పూర్తి కావటంతో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. త్వరలో జరిగే మంత్రివర్గ భేటీలో వీటి పైన నిర్ణయం తీసుకోనున్నారు. అటు చాలా రోజుల తరువాత మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నేతలతో భేటీ కానున్నారు. కాగా.. ఈ సమయంలోనే మాజీ మంత్రి కేటీఆర్ సీఎం రేవంత్ లక్ష్యంగా కీలక వ్యాఖ్యలు చేసారు. పార్టీ నేతలు.. కేడర్ కు కీలక పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో వ్యాఖ్యానించారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## బీజేపీలో చేరిన సినీ నటి ఆమని...

### ప్రజా సేవకు అంకితమవుతానని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో సినీ గ్లామర్ మళ్లీ తెరపైకి వచ్చింది. అలనాటి ప్రముఖ హీరోయిన్ ఆమని ఈరోజు కాషాయ కండువా కప్పుకున్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నటి ఆమని మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న మంచి పనులకు ఆకర్షితురాలై బీజేపీలో చేరినట్లు తెలిపారు. "భారతీయులం అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. మోదీ గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరాను. ఆయన సనాతన ధర్మం కోసం ఎంతో పాటుపడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పోరాటాలపై నెమ్మదిగా స్పందిస్తున్న బీజేపీ, ఇప్పుడు అనూహ్యంగా సినీ తారలను చేర్చుకోవడంపై దృష్టి పెట్టడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా విజయశాంతి, జయసుధ, జీవితా రాజశేఖర్ వంటి వారిని పార్టీలోకి ఆహ్వానించింది. కొందరు అగ్ర హీరోలతో బీజేపీ జాతీయ నేతలు భేటీ కావడం, దర్శకుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే, వీరిలో విజయశాంతి తిరిగి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు మళ్లీ సినీ ప్రముఖులను చేర్చుకోవడం వెనుక బీజేపీ వ్యూహం ఏమిటనే దానిపై చర్చ జరుగుతోంది. ఆమని బాటలోనే మరికొందరు నటీనటులు బీజేపీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

అమరావతి: మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు. గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు.

అఖండ భూమి

సోమవారం 22-12-2025

# జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సైకిల్ రైడింగ్

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సీఐ అజయ్ కుమార్ ,

రోడ్డు మార్జిన్ ను ఆక్రమిస్తే చర్యలు తప్పవు





**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండ పాలెం ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కె అజయ్ కుమార్ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సైకిల్ రైడింగ్ కార్యక్రమం చేపట్టి రహదారుల్లో రోడ్డు మార్జిన్ స్థలాన్ని ఆక్రమించి చిరు వ్యాపారాలు,తోపుడు బండ్లు నిలిపి వ్యాపారులు నిర్వహిస్తున్న వారిని హెచ్చరించారు. ఫుట్ పాత్ కు అవతల వైపు మాత్రమే పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలి కానీ ఫుడ్ పాతులను ఆక్రమించి వాహనదారులను, ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రజల గుండెల్లో ఆశలు వెలుగులు నింపిన మహా నేత ప్రజల పక్షాన నిలిచిన సంక్షేమ సారథి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు అన్నారు. ఆదివారం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎం మాకవరములు సర్పంచ్ కూడా చింతల్లి సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా జల్లి బాబులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా న్యాయంగా సమానత్వం సామాజిక భద్రతకు ప్రతిరూపంగా గతంలో చేపట్టిన పాలన చిరస్మరణీయమైనదిని అన్నారు నిత్యం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలే దేవుళ్ళుగా భావించే జగన్మోహన్ రెడ్డి ప్రయాణం నిరంతరం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే జగన్మోహన్ రెడ్డికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ కూడా రాజబాబు ఎంపీటీసీ కొడుకు రత్నం వైఎస్ఆర్పిపి అంబటి నూకాలమ్మ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రేగటి ముసలి నాయుడు వైసిపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు దర్శి కృష? ఎంపీటీసీ భవాని మాజీ సర్పంచ్ కొడుకు సూరిబాబు జీలుగు అచ్చురాజు ఉపసర్పంచ్ సత్యవతి పెంటయ్య కొర్ర బంగారయ్య పీసా కమిటీ అధ్యక్షుడు కొడుకు మోహన్ రాజబాబు శ్రీదేవి గౌరీ తరుణ్ జగన్ సన్యాసిరావు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

చెర్లోపాలెంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర



**నాతవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగలకుండా ప్రతి ఇంటికీ పోలియో రక్షణ అందాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు ప్రజల సహకారం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామస్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ: గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**?నర్సీపట్నం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని ఏపీ అసెంబ్లీ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పీకర్ గారు ప్రారంభించగా, వారి సతీమణి, కౌన్సిలర్ పద్మావతి గారు చిన్నారులకు స్వయంగా చుక్కలు వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 28,467 మంది (5 ఏళ్ల లోపు) చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. ?పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, “రెండు చుక్కలు – జీవితాంతం రక్షణ” అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య..

అల్లూరులో చిన్నారులకు పోలియో చుక్కలు..



**నందికొట్కూరు, డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ, “ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతర విజయం” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, మాండ్ర పురుషోత్తం రెడ్డి, మౌలాలి, నవీన్, ఫరూక్, కృష?, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పిల్లాడికి పోలియో చుక్కలు... కౌన్సిలర్ చాంద్ భాషా

24వ వార్డులో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం..



**నందికొట్కూర్ డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24వ వార్డులోని ఎంపీయుపి పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చాంద్ బాషా మాట్లాడుతూ, “ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై నిరంతర విజయం” అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పిల్లల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తని పేర్కొన్న కౌన్సిలర్ చాంద్ బాషా, తల్లిదండ్రులు ముందుకొచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి: ప్రత్తిపాటి

తల్లిదండ్రుల కంటే పసివారితో ఎక్కువ సమయం గడపడం అంగన్ వాడీ సిబ్బంది అదృష్టం.

నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన మాజీమంత్రి.

మహిళలకు సీమంతం, చిన్నారుల అక్షరాభ్యాసం, భోగిపండ్ల కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.







చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్): తల్లిఒడిని మించిన లాలన, ప్రేమ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించాలని, అంగన్ వాడీ సిబ్బంది ప్రతి బిడ్డను కంటికి రెప్పలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.. అనంతరం అక్కడ నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో పాల్గొని మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు అందించారు. తర్వాత చిన్నారులకు భోగిపళ్లు పోసి, వారితో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి**

అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్ని తమ సొంత బిడ్డల కంటే మిన్నగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, తల్లిదండ్రుల వద్ద కంటే తమవద్దే పిల్లలు ఎక్కువ సేపు ఉంటారనే వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చిన్నారుల్ని ఆడించి..లాలించి..వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. పసివారితో గడపడం దేవుడిచ్చిన వరంలా, గొప్ప అదృష్టంలా భావించాలని, ఎన్ని అసంతృప్తులు, చికాకులు ఉన్నా అన్నీ పక్కనపెట్టి, పిల్లల్ని ప్రేమగా అక్కున చేర్చుకోవాలన్నారు. జగ్గాపురం సమస్యలు పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు తప్పకుండా అందుతాయని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు, సమర్థత.. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్వార్థపరులు, దోపిడీదారులైన రాజకీయ నాయకుల్ని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాసరావు రెడ్డి, శివరాం కృష?, సర్పంచి ముద్దన తులసమ్మ, స్థలదాత రామారావు, గ్రామ పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, షేక్ బుడే, అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు...



బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఈడబ్ల్యుఐడీసీ

రాష్ట్ర డైరెక్టర్. గంజాయి. నాగముని....

**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కర్నూలు ఔట్డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 44 వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి.సీనియర్ పురుషుల విభాగంలో మొదటి స్థానం బాపట్ల జిల్లా జట్టు నిల్వగా,రెండవ స్థానంలో నెల్లూరు జిల్లా జట్టు నిలిచింది. మూడవ స్థానంలో గుంటూరు జిల్లా జట్టు నిలిచింది.స్త్రీల విభాగంలో అనకాపల్లి జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలవగా, బాపట్ల జిల్లా జట్టు రెండవ స్థానంలో,మూడవ స్థానంలో గుంటూరు జిల్లా జట్టు,నాలుగవ స్థానంలో కర్నూలు జిల్లా జట్టు నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్,రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి జోసెఫ్,జిల్లా ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్,జిల్లా డ్రాగన్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయి కృష? లు హాజరై గెలపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.నాగ ముని మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే తాము మెచ్చిన క్రీడలను సాధన చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.నేటి ఓటములను రేపటి విజయాలుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ నాయుడు,కేడీసీసీ మాజీ డైరెక్టర్ రమణారెడ్డి,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య,జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కృష?,జిల్లా షూటింగ్ బాల్ సంఘం కోశాధికారి నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో ముందడుగు

కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుంది....

కాట్రావులపల్లి లో రూ.2 కోట్లతో తలపెట్టిన సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ .....





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో ఎస్ జి రోడ్ నుండి హైస్కూల్ మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రూ. 2. కోట్లతో తలపెట్టిన సిమెంట్ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కాట్రావులపల్లి ఎస్ జి రోడ్ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సుమారు రెండు కోట్ల రూపాయలతో ఒక కిలోమీటర్ పొడవు సింగిల్ రోడ్డును డబల్ రోడ్డు గా ఏడు మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేసేందుకు ఈరోజు శంకుస్థాపన చేస్తున్నామని కాంట్రాక్టర్ సుంకర వెంకటరమణ, ఇంజనీర్లు సిహెచ్ సాయికిరణ్, కేస్ రాఘవరావు కలిసి రోడ్డు తొందరగా పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కంటే రామారావు, బిక్కిన బాబి, కారి చర్ల సత్తిబాబు, పప్పు గణేష్, కాకరపల్లి కామేష్ రాయుడు శివ, సూరిమిల్లి సత్తిబాబు, మారిన శ్రీనివాస్, లంక సత్తిబాబు, పోలినాటి ఎర్రా శాస్త్రి, దమరు సింగ్ మధు, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా కూరపాటి వారి నూతన వస్త్రబహూకరణ

ముఖ్య అతిథిగా జనసేన నేత మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని కూరపాటి వారి నివాసంలో నిర్వహించిన చిన్నారుల నూతన వస్త్రబహూకరణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**చిన్నారులకు ఆశీస్సులు..**

కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చైత్ర శ్రీ మరియు మణికంఠ రాజులకు నూతన వస్త్రాలను అందజేసి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సరదాగా గడిపిన ఆయన, వారి ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు.చరణ్ తేజ తో పాటు జనసైనికులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి పల్స్ పోలియో కార్యక్రమం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం తీసుకుందని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు రాజపుడి పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి ఆధ్వర్యంలో జగ్గంపేట పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21 తేదీ పల్స్ పోలియో కార్యక్రమం తీసుకున్నామని అన్నిచోట్ల పల్స్ పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియోను అరికడదామని అన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని డాక్టర్ పూజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భారత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీలా మహేష్, బోదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, ఐసిడిఎస్ సిడిపిఓ పూరి?మ కుటమి నాయకులు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధించే వరకు పోరాటం ఆగదు: గుజ్జుల గౌరీశ్వర నాయుడు.

వాల్మీకి బోయ గిరిజన తెగ పునరుద్ధరణ ప్రైవేటు బిల్లు పై రౌండ్ టేబుల్ సమావేశం..



**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వాల్మీకి బోయ గిరిజన తెగ పునరుద్ధరణ ప్రైవేటు బిల్లు అంశంపై ఆదివారం కర్నూలులోని మండల జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో వాల్మీకి బోయ సమాజం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాల్మీకి బోయ సమాజ పెద్దలు, ఉద్యోగ సంఘాల నాయకులు, యువత ప్రతినిధులు పాల్గొని బిల్లు ప్రాధాన్యతపై విస్తృతంగా చర్చించారు. వాల్మీకి బోయ గిరిజన తెగ పునరుద్ధరణ అనేది దయగా అడిగే అంశం కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కు అని వారు స్పష్టం చేశారు. వాల్మీకి బోయ సమాజం అనాదిగా అడవులను, భూమిని, ప్రకృతిని కాపాడిన ఆదివాసీ సమాజమని, అలాంటి సమాజాన్ని గిరిజన తెగ జాబితా నుంచి తొలగించడం వల్ల విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం వంటి రంగాల్లో తీవ్ర నష్టం జరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు, వాల్మీకి బోయ గిరిజన తెగ పునరుద్ధరణ ప్రైవేటు బిల్లు మనపై జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన మార్గమని పేర్కొన్నారు. ఈ బిల్లు పాస్ అయితే వాల్మీకి బోయ సమాజానికి విద్య, ఉపాధి, సామాజిక న్యాయం లభిస్తాయని తెలిపారు.

## పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దుదామన్న ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయితీ కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని 5 సం” లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ,ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,శనగ నారాయణ రెడ్డి , మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పీటీసీ సర్పంచ్ మంత్రు నాయక్ ,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ,వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ ,తోట మహేష్ నాయుడు ,కొత్తమాసు సుబ్రహ్మణ్యం ,షేక్.మస్తాన్ వలి ,కందుల నారాయణ రెడ్డి,పేరం రమణారెడ్డి ,వార్డు మెంబర్ చేదూరి కిషోర్ ,జనసేన రమేష్ ,డాక్టర్ చంద్రశేఖర్ ,కార్యదర్శి రామసుబ్బయ్య ,నక్క రాములు ,వెంకట్రావు గౌడ్ ,ఆనంద్ ,మల్లిపెద్ది శివరామకృష? ,నెమలిపురి సురేష్ ,మల్లికార్జున ,అల్లా మాలిక్ ,బొందిలి కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నిమతులైన జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పిటిసి పరిమి బాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన గండేపల్లి మండల జడ్పిటిసి సభ్యులు పరిమి బాబు ఆధ్వర్యంలో గండేపల్లిమండల తెలుగు యువత అధ్యక్షులు సుంకవల్లి రమేష్ సారంగ బాబు, సీనియర్ పాత్రికేయులు పండు తదితరులు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిమి బాబు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పాటుపడిన మా ప్రియతమ నాయకుడిని మళ్ళీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ఎంతో ఆనందంతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగాసత్కరించుకుంటున్నామని అన్నారు.

అఖండ భూమి

సోమవారం 22-12-2025

# సంపూర? పోలియో నిర్మూలనే పల్స్ పోలియో లక్ష్యం















డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు క ృష? డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర? పోలియో నిర్మూలన లక్ష్యం అని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు పిట్టల వాని పాలెం మండలంలో పల్స్ పోలియో చుక్కలు వేయటం విజయవంతంగా నిర్వహించారు సంగుపాలెం కోడూరు గ్రామాల్లో డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు చందోలు లో బాపట్ల నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ నిజాం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు చందోలు లో మండల కన్వీనర్ అఫ్జల్ చిన్నారులకుజి పోలియో చుక్కలు వేశారు చందోలు గ్రామంలోని నది ముల్లాయి పాలెం లో ఆమని చిన్నారులకుజి పోలియో చుక్కలు వేశారు ఖాజీపాలెం లో చిన్నారులకు గ్రామ సర్పంచ్ కుంత అనుష ప్రసన్న రాజు పోలియో చుక్కలు వేశారు అల్లూరు లో తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమత్స రవి వర్మ పోలియో చుక్కలను వేశారు బాపట్ల ప్యాడ్సన్ పేట లో అరుణా కుమారి పోలియో చుక్కలను వేశారు అల్లూరు లో నాగమణి పోలియో చుక్కలను వేశారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా ఉండాలని ముఖ్య ఉద్దేశంతో పోలియో నిర్మూలనలో కీలక మైన పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 1995 లో ప్రారంభించడంతో భారతదేశం పోలియోపై పోరాటంలో ఒక ముఖ్యమైన అడుగు ముందుకు వేసింది 1994 అక్టోబర్ 2 న (గాంధీ జయంతి) ఢిల్లీలో జరిగిన మొదటి పెద్ద ఎత్తున టీకా ప్రచారం జాతీయ పల్స్ పోలియో ప్రచారానికి పూర్వగామితరువాత దో బూంద్ జిందగీ కి (జీవితంలో రెండు చుక్కలు) అనే నినాదం భారతదేశం పోలియోను నిర్మూలించడానికి చేస్తున్న ప్రయత్నాలకు పర్యాయపదంగా మారడంతో ఈ ప్రచారం ఐకానిక్‌గా మారింది కావున 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశంగా చేసుకుందాం చూసుకుందాం ఈ కార్యక్రమంలో గ్రామ వైద్య సిబ్బంది రఘు బాల మ ఆశ వర్కర్ నిర్మల మీనా లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

జనసేన నాయకులు గుడివాడ క ృష?



**డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాల్ని మాధవ నగరం గ్రామంలో ఆదివారం ఉదయం 7 గంటలకు ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిర్వహించగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ నాయకులు గుడివాడ క ృష? పిల్లలకు పోలియో చుక్కలు వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలని ఎవరికి ఎన్ని పనులు ఉన్నా ముందుగా ఐదు సంవత్సరం లోపున పిల్లలకు దగ్గరలో ఉన్న కేంద్రాల వద్దకు తీసుకుని వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## డిస్టిక్ గవర్నర్గా ప్రమాణస్వీకారం చేసిన తోలేటి సూర్యనారాయణ

అభినందించిన ఆర్సి సమ్మెట సాయిరాం, వాకర్స్ సభ్యులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వాకర్స్ ఇంటర్నేషనల్ 34 వ కౌన్సిల్ సమావేశాలు వైజాగ్ లో రెండు రోజులు అంతర్జాతీయ అధ్యక్షురాలు ప్రభావతి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ఈ సమా వేశము నందు డిస్ట్రిక్ట్ 103 గవర్నర్గా తోలేటి సూర్యనారాయణ చే ప్రమాణ స్వీకారం చేయించి, అభి నందనలు తెలిపారు .గత సంవత్సర కాలంలో హెల్త్ క్యాంపు లు నిర్వహణ , పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు నాటుట. వేసవి కాలంలో చలివేంద్రం నిర్వహణ , నడు నడిపించు అనే కార్యక్రమం తీసుకొని ఎక్కువ మందికి సభ్యులుగా చేర్చుతానని , క్లబ్బులను అన్ని విధాల మంచి కార్యక్రమాలతో ముందు కు తీసుకెళ్లి మంచి పేరు తీసుకొస్తానని తెలిపిరి. తదుపరి నూతన అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి. రవి రాజు , ఏరియా వైస్ ప్రెసిడెంట్ గుప్తా , ఆర్ సి మాసవరపు భాస్కర రావు , తాజా మాజీ ఏవిపి డాక్టర్ నాగేంద్రరావు , మాజీ గవర్నర్ సప్పా నాగేశ్వరరావు , ఉండవల్లి సత్యనారాయణ , సూర్య నారాయణమూర్తి , ఆకెళ్ళ సత్యనారాయణ. కీర్తి బాబ్జి , చదరం శివాజీ , కుందం సత్యనారాయణ , జల్లి సుజాత, జగ్గంపేట వాకర్ హెల్త్ క్లబ్ ఆర్సి సమ్మెట సాయిరాం డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ పుర్రే సూరన్న , మరియు వారి అల్లుడు నక్క వీర వెంకట సత్యనారాయణ వరలక్ష్మి, గణేష్, పరమేశ్వర్ తదితర వాకర్స్, మిత్రులు , పలువురు అభినందనలు తెలిపారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం పోలియో మహమ్మారిని తరిమికొడదాం



రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్

పోతుల మోహనరావు

**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు తెలిపారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గండేపల్లి మండలంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, సమయానికి పోలియో చుక్కలు, టీకాలు వేయించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వఛ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోహనరావు సూచించారు. పోలియో రహిత రాష్ట్రం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిద్దామని మంత్రి ఈ సందఠరేగా తెలిపారు. ఈ కార్యక్రమం లో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామక ృష?, పిఎసిఎస్ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ, పైల వెంకన్న, అక్కిన సుదర్శన్రావు, బొల్ల సతీష్, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు



వైపాలెం షేక్.వలి రేషన్ డీలర్

**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మెయిన్ రోడ్ పోలియో చుక్కలు శిబిరం చిన్నారి లకు పోలియో చుక్కలు వేసిన షేక్.వలి రేషన్ డీలర్ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి చిన్నారులను అంగవైకల్యం బారినుంచి కాపాడవచ్చని వలి అన్నారు. ఆదివారం నాడు నిర్వహించిన పల్స్ పోలియో చిన్నారుల కు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా షేక్.వలి మాట్లాడుతూ. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయడం ద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టి అంగవైకల్యం రాకుండా చిన్నారులకు బంగారు భవిష్యత్ అందించ వచ్చని తెలిపారు.

## మాజీ. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు

నందికొట్కూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ దార.సుధీర్ ఆధ్వర్యంలో...



**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారాసుధీర్ గారి ఆధ్వర్యంలో, బ్రాహ్మణకొట్కూరు మరియు నందికొట్కూరు పాత బస్టాండ్ వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.లి అనంతరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, నందికొట్కూరు నందు చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.లి తదుపరి వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో, వైయస్ఆర్ అభిమానుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 101 మంది వైయస్ఆర్ అభిమానులు స్వఛ్ఛందంగా రక్తదానం చేశారు.లి అనంతరం వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ సెలబ్రేషన్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేట్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు.లి తదనంతరం జగనన్న జన్మదిన వేడుకలను వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతాంగానికి మేలు చేయడంలో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంది : ప్రత్తిపాటి

పంట ఉత్పత్తుల నిల్వకోసం సకల హంగులతో జీడీసీఎంఎస్ భారీ గోదాము.

జీడీసీఎంఎస్ యంత్రాంగం, రైతులకు మెరుగైన సేవల్ని పారదర్శకంగా అందించాలి.

జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గోదాము, దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** రైతుల ప్రయోజనాల ద ృష్ట్యా, పంట ఉత్పత్తుల నిల్వకు ఉపయోగపడేలా రూ.5.60 కోట్లతో 2,600 టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాము..దుకాణ సముదాయం... ఇతర భవనాల్ని జీడీసీఎంఎస్ యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా రైతాంగానికి అందుబాటులో ఉంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం ఆయన నరసరావుపేట సమీపంలో సత్తెనపల్లి రోడ్డులో జీడీ.సీ.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారీ గోదాము, దుకాణ సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీ క ృష?దేవరాయలు, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబులతో కలిసి ప్రారంభించి, సభనుద్దేశించి మాట్లాడారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు

వ్యవసాయానికి, రైతాంగానికి అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులందరం రైతుల పక్షాన నిలుస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా క ృషి చేస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీడీసీఎంఎస్ యంత్రాంగం రైతులకు సేవలదించడంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతోనే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని, రైతాంగం వాటిని తూ.చ తప్పక అమలు చేస్తే వ్యవసాయంలో ఎదుర్కొనే ఒడిదొడుకుల్ని అధిగమించవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు సహా యాంత్రీకరణ పరికరాల అందజేత, మద్ధతు ధర అమల్లో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిలుస్తోందన్నారు. జీడీసీఎంఎస్ విభాగం రైతులకు ఉపయోగపడే విధానాలు, నిర?యాలతో పారదర్శ కంగా సేవలు అందించాలని ప్రత్తిపాటి ఈ సందఠరేగా సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, డీఎం హరిగోపాల్ , కూటమి నాయకులు, జిల్లా రైతు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి ‘రెండు చుక్కలు’ ఆలమూరులో పండుగలా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం





**ఆలమూరు, డిసెంబర్ 21(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం అత్యంత చురుగ్గా ప్రారంభమైంది. “నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి. సాయి కిషోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందఠరేగా ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన చిన్నారులే దేశానికి రేపటి సంపదని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. వైద్య అధికారులు డాక్టర్ సాయి కిషోర్, డాక్టర్ భాగ్యశ్రీ మరియు ఎన్. లక్ష్మీ స్నేహ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు.?ఈ కార్యక్రమంలో హెల్త్ వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించడంలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమని ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ కార్యక్రమం.

దాత.ఎక్కల దేవి.చంద్రమౌళి సహకారంతో.....

పగిడ్యాల సర్పంచ్ పెరుమాళ్ళ. శేషన్న ఆధ్వర్యంలో.....




**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** క్రిస్టమస్ పండగ సందఠరేగా నందికొట్కూరు సి.ఎస్.ఐలి చర్చి ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి పాఠశాల కబడ్డీలి పోటీల్లో పాల్గొనే కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్ లు పంపిణీలి కార్యక్రమం పగిడ్యాల మోడల్ స్కూల్ కబడ్డీ క్రీడాకారులకులిదాతలిఎక్కలదేవి.చంద్రమౌళిలిసహకారంతోలి పగిడ్యాలలి సర్పంచ్ పెరుమాళ్ళ. శేషన్న ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందఠరేగా కబడ్డీ క్రీడాకారులు అందరూ.దాత.ఎక్కలదేవి.చంద్రమౌళిలి గారికి లిప్రత్యేక మైన క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ. మధు. వెంకటేశ్వర్లు. బాలు. తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందఠరేగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందఠరేగా నర్సీపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎట్ల ఉమా శంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందఠరేగా నాతవరం మండలంలో గల 31 గ్రామపంచాయతీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై జన్మదిన సందఠరేగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాతవరం మండల అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు నాతవరం గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు రెడ్డి వరహాలు బాబు అంకుల్ రెడ్డి వెంకటరమణ పోలిరెడ్డి చిన్నరాజు కంబి వంశీ అప్పిరెడ్డి మహేష్ చిటికెల రామక ృష? తమ్మిశెట్టి కోటేశ్వరరావు పెదపాటి శ్రీను ఉత్తర లక్ష్మీనారాయణ తానారి లో వ వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యడ్లపాడు మండలంలోని జగ్గాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని విద్యార్థినులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి విద్యార్థినులకు, స్థానిక మహిళలకు తినిపించి, బ్రాహ్మణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆలోచనలో ఆధునికతను, ఆచరణలో మానవీయతను జోడించి.. హెరిటేజ్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వారు అందిస్తున్న సేవలు అమోఘం అని, స్ఫూర్తిదాయక నాయకురాలు నారా బ్రాహ్మణి అని, వారు చేస్తున్న సేవలు ఎంతోమందికి మార్గదర్శకం అని అన్నారు

## అంగవైకల్యం బారినపడకుండా పోలియో చుక్కలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి చిన్నారులను అంగవైకల్యం బారినుంచి కాపాడవచ్చని వికలాంగుల హక్కుల పోరాట సమితి( %ఎన్పీఆర్% ) ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు స్థానిక కొత్తగోళ్ళవిడిపి అంగన్వాడీ కేంద్రం లో వైద్య శాఖ, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కేంద్రం లో మాజీ ఎంపీటీసీ నక్క. వెంకట చెన్నయ్య తో కలిసి చిన్నారుల కు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంబిం చారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ... చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయడం ద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టి అంగవైకల్యం రాకుండా చిన్నారులకు బంగారు భవిష్యత్ అందించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎయన్ ఎం మూడావత్. వాణిబాయి, అంగన్వాడీ కార్యకర్త పూజల. మూర్తెమ్మ, ఆయా యస్.నాగేశ్వరి, ఆశా వర్కర్ ఓ. సారమ్మ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల ఆరోగ్య సంరక్షణ కోసమే పల్స్ పోలియో కార్యక్రమం : మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు



**చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి 5 ఏళ్లలోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో బారిన పడకుండా చూడాలని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు ఆదివారం నాడు గణపవరం గ్రామంలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమలలో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందరరేగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధముగా ఏదైనా కారణాలతో ఎవరైనా వారి పిల్లలకు నేడు పోలియో చుక్కలు వేయించుకోకపోతే అలాంటి వారిని గుర్తించి మరుసటి రోజే వారి గ ృహాలను సందర్శించి వారికి కూడా పోలియో చుక్కలు వేయాలని గ్రామంలో ఉన్న వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లకు సూచించారు,కార్యక్రమంలో గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కెల్లంపల్లి అచ్చయ్య సొసైటీ అధ్యక్షులు పెంట్యాల శేషయ్య పాల్గొనడం జరిగినది.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం...!



నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్

**నల్గొండ జిల్లా డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు..అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు...

## సీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి



**బెల్లంపల్లి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలల్లో పలువురు కాంగ్రెస్ పార్టీ ద్వారా సర్పంచులుగా గెలుపొందిన సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల జరిగిన రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలల్లో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట స్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ%శీ%లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి,సుమారుగా 85 శాతం సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ,ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృషిని ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ,ఇది కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అయన పేర్కొన్నారు. ఈ విజయాలు ఇలాగే కొనసాగాలని,ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని సీఎం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి ని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,అభివ ృద్ధి పనులే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతుకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ,గెలిచిన సర్పంచులతో కలిసి గ్రామాల అభివ ృద్ధికి మరింత శ్రమిస్తామని అయన హామీ ఇచ్చారు...

## కుమ్మరులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి



మండల అధ్యక్షులు సుధీర్ పిలుపు....

**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా విజయం సాధించిన గంగాధరి లత శ్రీనివాస్ లను ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాలలో అభివ ృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, ఘన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షులు కొరుకూరి బాలరాజు, కుమ్మరి సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన : పెరిక అంజయ్య...!



**నల్గొండ పట్టణం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా పట్టణంలో నాగార్జున కాలేజీ మైదానంలో మునుగోడు అభివ ృద్ధి ప్రదాత మన ప్రియతమ నాయకులు గౌరవ ఎమ్మెల్యే మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి... శాలువాతో ఘనంగా సత్కరించి, స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య...ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు...

## ఎన్ఆర్పి ధర కంటే ఎక్కువ వసూలు చేయడం నేరం...!



నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్

**మునుగోడు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** గరిష‘ చిల్లర ధర(ఎన్ఆర్ పి) కంటే ఎక్కువ వసూలు చేయడం నేరం అని వినియోగదారుల వ్యవహారాలు పౌర సరఫరాల శాఖ ఎనోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాపార, వాణిజ్య సంస్థ ఐనా సరే గరిష్ట చిల్లర ధర కంటే అధికంగా వసూలు చేస్తే ఆయా సంస్థలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే హక్కు ప్రతి పౌరునికి ఉందని చెప్పారు. వినియోగదారులను మోసం చేసే వ్యాపారులకు జరిమానాతో పాటు అవసరమైతే శిక్ష కూడా విధిం చే అవకాశం లేకపోలేదని వివరించారు...

# క్రీస్తు చూపిన మార్గంలో చంద్రబాబు ప్రజల సుఖసంతోషాలు, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు : ప్రత్తిపాటి

స్వార్థం వీడి, సమాజ హితం కోసం పాటుపడటమే ఆ ప్రభువుకు అందించే నిజమైన కానుక.

నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ద్వేషించేవారిని కూడా ప్రేమించాలని చెప్పిన మహోన్నతుడైన ఏసు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటున్నామని, ఆ ప్రభువు ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలనే గొప్ప సందేశం ఈ పండుగ తెలియచేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి కేక్ కట్ చేసి, చిన్నారులకు తినిపించి వేడుకల్ని ప్రారంభించి, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

### సమర్థత, అనుభవం, కష్టంతో రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేస్తున్నారు

ప్రజలందరి సంతోషం, సుఖశాంతులే లక్ష్యంగా, పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా దళితవాడల అభివ ృద్ధికి ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించిన నాయకుడు ఆయనొక్కడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మైనారిటీ క్రైస్తవ యువత ఉన్నతవిద్య కోసం గతంలో చంద్రబాబు అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్యపథకాన్ని జగన్ నీరుగార్చాడన్నారు. పేదలకు కష్టమొస్తే వెంటనే స్పందించే మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు. పనితీరును ప్రతి ఒక్కరూ గమనిం చాలన్నారు పేదలు సంతోషంగా ఉండాలంటే అది టీడీపీ, కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని, చంద్రబాబు వంటి నాయకుడు ఉంటేనే రాష్ట్రసంపద పెరిగి, పేద, మధ్య తరగతి వర్గాలకు చేరుతుందన్నారు. జగన్ లాగా అప్పులు చేసి గొప్పలకు పోయి, ప్రజలకు తిప్పలు తేకుండా... కష్టం, సమర్థత, అనుభవంతో రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేస్తున్న చంద్రబాబు పాలనే ప్రజలకు మేలు చేస్తుందన్నారు.

### మీ భవిష్యత్ కోసం ... టీడీపీ నాయకత్వం ఐదేళ్లు కష్టపడుతోంది

కష్టాలు తొలగిపోయి, బీదలకు మంచి భవిష్యత్ చేకూరాలని, అందుకోసం 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని, ప్రభువుని వేడుకోవాలన్నారు. మీరు ఒక్కరోజు కష్టపడి ఓటేస్తే, ఐదేళ్లపాటు మీకోసం కష్టపడే నాయకత్వం దొరకడం మీ అందరి అద ృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా , పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. సెమీక్రిస్మస్ ను ఘనంగా నిర్వహించిన పార్టీ ఎస్సీ సెల్ ప్రతినిధులందరికీ పేరుపేరునా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొండా వీరయ్య, పట్టణ అధ్యక్షులు కుల్లి చిన్న బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి





ముఖ్యమంత్రి చూపిన మార్గంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజల అనారోగ్య సమసల్ని నయం చేస్తోంది

రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి

40వ ఉచిత మెగా కంటి-గుండె వైద్య శిబిరాన్ని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట డిసెంబర్ 21 ( అఖండ భూమి న్యూస్):** ప్రజల కనీస అవసరాలు తీర్చడం, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతని, పేదలు ఎలాంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై బాధపడకూడదన్న సదుద్దేశంతోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రెండు చుక్కలతో జీవితాలను కాపాడుకోవచ్చనే వాస్తవాన్ని చిన్నారుల తల్లిదండ్రులు గ్రహించాలని, పల్స్ పోలియో ఆవశ్యకతను గుర్తించాలని ఆయన సూచించారు. ఆదివారం పురుషోత్తమపట్నంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రి వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన 40వ ఉచిత కంటి-గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీలో పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

### అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం

ప్రజల ఆరోగ్య రక్షణకోసం దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా పాటుపడుతున్నారని, ఆయన చూపిన మార్గంలో తమవంతుగా నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవల్ని అందిస్తున్నట్లు ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదన్న క ృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్యరంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. అనారోగ్య రహిత చిలకలూరిపేటే లక్ష్యంగా ప్రజలకు వైద్యసేవలు అందించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

### రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ..

రాష్ట్రవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపున్న 54 లక్షల మంది చిన్నారులకు కూటమిప్రభుత్వం పోలియో చుక్కలు వేయిస్తోందని, రెండు చుక్కలతో చిన్నారులకు జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని ప్రతి తల్లీతండ్రీ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పోలియో రహిత సమాజానికి అందరూ సహకరించాలని, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, తోట బ్రహ్మస్వాములు, తోట రామ్మూర్తి, కంచర్ల శ్రీనివాసరావు, డాక్టర్ పెద్ది నవీన క ృష?, డాక్టర్ కిరీటి రతన్, డాక్టర్ రవి, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరిచిన మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

- రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల

- మంత్రి పొంగులేటి ఆదేశాలతో పాల్వంచలో కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమం



**పాల్వంచ, డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** భారతదేశానికి అహింసా సిద్ధాంతంతో స్వాతంత్రం సముపార్జించి పెట్టిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ పేర గ్రామీణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ టీపీసీసీ,డిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న,రాష్ట్ర రెవెన్యూ గ ృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆదేశాలతో పాల్వంచలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు గాంధీజీ చిత్రపటాలు చేత పూని విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల బతుకుతెరువు కోసం గత 20 సంవత్సరాలుగా క్రితం సోనియా గాంధీ,మన్మోహన్ సింగ్ నేత ృత్వంలో 100 రోజుల ఉపాధి హామీ అందేలా చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రంలో మోడీ,అమిత్ షా ల నేత ృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అధికార మదంతో గాంధీ పేరును తొలగించి యావత్ భారత ప్రజలను దిగ్రారేతికి గురి చేసిందన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించకుండా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉద ృతం చేస్తామని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమాని కి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించగా,ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కిన్నెరసాని సర్పంచ్ వజ్జా రామక ృష?,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,కాపర్తి వెంకటాచారి,గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి,కట్ట సోమయ్య,ఎస్.కె చాంద్ పాషా మాలోత్ కోటి నాయక్,కటుకూరి శేఖర్,డిష్ నాగేశ్వరరావు,అడేపు చిన్న వెంకటరామయ్య,అజ్మీర జగదీష్,తేజావత్ కిషోర్, సాంబయ్య,వై వెంకటేశ్వరరావు, బ్యాంక్ చారి,అనాసి శ్రీను,ఎస్ కె బాషా, సంగెం చారి,హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన క్యామ



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని నెమరగోముల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గెలుపొందిన వార్డు సభ్యులను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితో కలిసి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## సర్పంచ్, పాలకవర్గ సభ్యుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని రాంపూర్ తండా నూతన సర్పంచ్ గా ఎన్నికైన గుగులోత్ బద్దు నాయక్, వార్డు సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం నాడు హైదరాబాదులోని తన నివాసంలో శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.....

## గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడిని పరామర్శించిన సుధీర్....



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా విజయం సాధించిన కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన చీరాల బాలశంకర్ ను ఆదివారం నాడు తెలంగాణ కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షులు కొరుటూరి బాలరాజు, కొలనుపాక గ్రామ అధ్యక్షులు తెరాల సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు...

## దోమకొండ సర్పంచ్ ఐరిని నరసయ్యకు సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం దోమకొండ మార్కండేయ మందిరంలో నూతన సర్పంచ్ ఐరేని నరసయ్య, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులకు పద్మశాలి విలేకరుల తరపున సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ ఐరేనీ నరసయ్య, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్, ఐరేనీ లతా రాజేందర్, బత్తిని సునీత సిద్ధ రాములు, బీసూ సతీష్, పద్మశాలి పత్రిక విలేకరులు బీసు సంతోష్ కుమార్, బండారు శంకర్, గాలికిషన్ , బొమ్మెర బాలయ్య లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గ్రహణం

-మున్సిపల్ కమిషనర్ చేసిన పనికి, లబ్ధిదారులకు శాపం..

-గత నెల 29న ఖరారైన ఇండ్ల పంపిణీ ముహూర్తం..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజా ప్రతినిధులను సంప్రదించి నవంబర్ 29న డ్రా పద్ధతిలో 336 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు చేశారు. అంతా సవ్యంగా జరుగుతుందని, మరో నాలుగు రోజుల్లో ఇంటి వారమవుతామని లబ్ధిదారులు సంతోషంతో ఉన్న సమయంలో మున్సిపల్ కమిషనర్ రాజు నవంబర్ 27న లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. లబ్ధిదారుల తలరాతకు మున్సిపల్ కమిషనర్ అడ్డు అన్నట్టు లబ్ధిదారుల ఆశలు ఆవిరయ్యాయి. మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎప్పుడెప్పుడా అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.




**కొత్త లేడీ కమిషనర్ తో డబుల్ ఇండ్ల పంపిణీ జరుగుతుందా**

ఎలాంటి అనుభవం లేని గ్రేడ్ వన్ ఆఫీసర్ శ్రావణి కి ఎక్కడ కమిషనర్ గా చేసిన అనుభవం లేదు. మొదటి పోస్టింగ్ ఆర్మూర్ లోనే ఇచ్చారు. ఇంకా ప్రజా ప్రతినిధులతో పరిచయాలు లేవు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి ముహూర్తం ఎలా ఖరారు చేస్తారు. ఎప్పుడు పంపిణీ చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

**జిల్లా కలెక్టర్ తో మాట్లాడతా.. ఎమ్మెల్యే పైడి**

అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పంపిణీ జరిగే విధంగా చూస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. ఇళ్ల పంపిణీ పై లబ్ధిదారులు హైరానా పడవద్దని 1300 ప్లాట్ లలో, పెరికిట్ కోటార్మూర్ లో నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని, అవినీతి కమిషనర్ రాజు లేనంత మాత్రాన ఇళ్ల పంపిణీ ఆగదని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# నిరసన ర్యాలీ విజయవంతం...!




నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్

**నల్గొండ జిల్లా డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఏఐసిసి పిలుపు మేరకు %ూజజ% అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ గారి సూచనలతో నల్గొండ జిల్లా %ణజజ% అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఆధ్వర్యంలో %వీచీ=జు+ూా% (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం) చట్టంలో నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించిన మోదీ కుట్రలను నిరసిస్తూ నల్ల రిబ్బన్ తో మహాత్మా గాంధీ చిత్ర పాటలతో నిరసన కార్యక్రమం విజయవంతం అయింది...నల్గొండలోని క్లాక్ టవర్ నుండి రామగిరి లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించాము.అనంతరం గాంధీ విగ్రహం ముందు నిరసన నిర్వహించి మోదీ ఫాసిస్టు ఆలోచనలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు...2004 లో శ్రీమతి సోనియా గాంధీ %ఖూూ% చైర్ పర్సన్ గా మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు దేశంలో ఉపాధి లేక,వలసవెలుతున్న అణగారినవర్గాలో ధైర్యం నింపడానికి 2005 లో %వీచీ=జు-+ూా% చట్టం వచ్చిందన్నారు.దేశంలో గత 20 సం.లుగా %దీజ,ాజ,ాు% ఆదివాసులకు ఎంతో మేలు చేకూరిందని కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో దేశ ప్రజలకు కాపాడిన గొప్ప ఉపాధి చట్టం అని అన్నారు..దేశ సంపదను అంబానీ, అదానిలకు కట్ట బెడుతున్నా బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై కక్ష గట్టిన మోదీ దేశంలో కాంగ్రెస్ నేతల పేర్లు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.140 కోట్ల హ ృదయాల్లో మహాత్మా గాంధీ "జాతిపితగా" స్థానం ఉన్నదని గాడ్సే ను పూజించే %దీజీూ%. గాంధీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తున్నారు.ప్రపంచంలో అనేక దేశాలు గాంధీ సిద్దాంతాలు అనుసరిస్తుంటే %దీజీూ% మాత్రం వ్యతిరేకించడం దుర్మార్గం అన్నారు..ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి సునీత,జిల్లా సీనియర్ నాయకులు కన్నా రావు గారు,సుధాకర్ పోకల దేవదాస్,%వీణ% ముంతాజ్ అలీ,చింతమల్ల వెంకటయ్య,గాజుల శ్రీనివాస్,తలకొపుల సైదులు,మెరుగు శ్రీనివాస్ నూనె కోటి,జిల్లేపల్లి పరమేశ్, పగిల్ల శివ,చర్లపల్లి గౌతమ్,పోకల కిరణ్, జెల్ల వెంకటేశ్వర్లు, కిరణ్,%×చీఖజ% చైర్మన్ అంబటి సోమన్న,%ాజ% సెల్ చైర్మన్ బోడ స్వామి, పుట్ట వెంకన్న,రాజేందర్ రెడ్డి,సేవాదళ్ చైర్మన్ మేకల సాగర్ రెడ్డి,రావుల పర్వతాలు,లక్ష్మీ నారాయణ,శ్రీనివాస్,కటంవెంకన్న గౌడ్, పల్లె రవి, విశ్వనాధుల శివ చారి,సైదాచారి, లింగయ్య,గోపినాథ్,మహేష్ మిర్యాలగూడ పట్టణ యూవజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి అజయ్ వివిధ అనుబంధ సంఘాలు మండల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొనారు....

# గాడ్సేను మహాత్మునిగా చిత్రీకరించేందుకే బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు







జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే సహించేది లేదు....

ప్రభుత్వ విప్ బీర్ల హెచ్చరిక....

**భువనగిరి డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ, అభివ ృద్ధి పథకాలలో గాంధీ జీ పేరును తొలగిస్తారేమోగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో నుండి మహాత్మాగాంధీజి చెరిపి వేయలేరని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కు దగ్గర మహాత్మా గాంధీ చిత్రపటాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టుకొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షాలు ఆర్ఎస్ఎస్ అడుగుజాడలలో నడుస్తూ కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబంపై క్షక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. ముందుగా ఆయన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ, పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్వీక మిషన్ పథకాన్ని తెచ్చిందని అన్నారు. గతంలో ఉపాధి హామీ నిధులు 90% కేంద్రమే భరించి, 10% మాత్రమే రాష్ట్రాలు భరించే వని తెలిపారు. 2025 చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్రాలు 40% భరించాలని కేంద్రం ఏకపక్షంగా చట్టం తీసుకురావడం వలన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం తూర్పు పొడుస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ద్వారా మన రాష్ట్రంపై ఏటా 1000 కోట్లు భారం పడుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలలో గాంధీ పేరును తొలగిస్తారేమోగాని బారత దేశ పేదప్రజల గుండెల్లో నుండి గాంధీని దూరం చేయలేరని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ దేశ ప్రజల హ ృదయాలలోఎప్పుడు ఉంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబంపై క్షక్ష సాధించడం మానుకోవాలని హితువు పలికారు. లేకుంటే దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర, మండల, పట్టణ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గొంగిడి





**బొమ్మలరామారం డిసెంబర్ 21.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో మండలంలోని రంగాపురం మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి, వినియోగదారుల మండలాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగినేనిపల్లి మాజీ సర్పంచ్ బట్కూరి బీరప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు......

## జనరల్ స్థానంలో దళిత బిడ్డ సర్పంచ్...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**కనగల్ మండలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** కంపసాగర్ గ్రామపంచాయతీ జనరల్ స్థానంలో ఒక దళిత బిడ్డ మాదిగ కాంగ్రెస్ పార్టీ,ధర్మ సమా జ పార్టీ మద్దతుతో భారీ మెజార్టీతో కొండా రమాదేవి, భాస్కర్ గెలుపొందారు. గ్రామ ప్రజలు సేవా కార్యక్రమానికి మంచితనానికి గ్రామ ప్రజలు ముగ్గ చూపారు. ఈ విజయం గ్రామ ప్రజలు నా మీద నమ్మకం తో మీకు ఇంకా సేవా కార్యక్రమాలు మీరు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మీకు ఎప్పుడు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మాట్లాడడం జరిగింది.

## 10 వ తరగతి 100 రోజుల ప్రణాళిక ఖచ్చితంగా అమలు చెయ్యాలి..MEOs



**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** 10 వ తరగతి 100 రోజుల ప్రణాళిక పరిశీలన కోసం లు ఆదివారం జిహెచ్ఎస్ వై పాలెం, జెడ్పిహెచ్ఎస్ వైపాలెం ఏపిటిడబ్లుఆర్ యస్ పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి రోజూ 5పీరియడ్స్ హెచ్ఎంఎస్ టీచర్లు టైమ్ టేబుల్ ప్రకారం అమలు చెయ్యాలి ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు పెట్టి మార్క్స్ అప్లోడ్ చెయ్యాలని టీచర్ల ను ఆదేశించారు. రాని వారికి ఫోన్ చేసి పిలిపించాలి,తల్లితండ్రుల తో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలని కోరారు. అందులో భాగంగా ఆంజనేయులు ఉపాధ్యాయులు దేవ ప్రసాదు కలసి స్టడీ కి రానివారీ ఇంటికి వెళ్లి తల్లితండ్రులతో మాట్లాడి కారణాలు తెలుసుకన్నారు .తల్లితండ్రుల ఇకనుండి రెగ్యులర్ గా పంపుతామని తెలిపినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలి బాయి, వీరా చారి, అన్సారీ పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్ల అన్నప్రసాద విచారణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద విచారణ పథకానికి కె. నాగ వెంకటేశ్వరరావు ,హైదరాబాద్ వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది.దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## 713 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా అధికార యంత్రాంగం




**కరీంనగర్ డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల విధులకు దుమ్మ కొట్టిన 713 మంది ఉద్యోగులకు జిల్లా అధికార యంత్రం శనివారం నాడు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సాంకేతిక సామాన్య లోపాల వలన కొందరికి అన్యాయం జరిగిందని, బదిలీ, పదవీ విరమణ అయిన వ్యక్తులకు కూడా సోకాజు నోటీసులు జారీ చేయడం గమనార్హం. జిల్లా అధికార యంత్రాంగం పంపిన షోకాజ్ నోటీసులను పున పరిశీలన చేయాలని కోరుతున్నారు....

## గుడ్డుపై అపోహలు.. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ క్లారిటీ..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఇండియాలో దొరుకుతున్న గుడ్లను ప్రజలు ఏ అనుమానాలు లేకుండా తినవచ్చని స్పష్టం చేసిన ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా గుడ్లలో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో పెద్దఎత్తున వార్తలు అవన్నీ ఒట్టి పుకార్లు మాత్రమేనని తాజాగా క్లారిటీ ఇచ్చిన ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నట్లు ఇప్పటివరకు శాస్త్రీయంగా నిరూపించబడలేదని స్పష్టం చేశారు.

## టీ20 వరల్డ్‌కప్‌కు భారత జట్టు ప్రకటన..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభంకానున్న టీ20 వరల్డ్‌కప్ కెప్టెన్‌గా సూర్యకుమార్, వైస్ కెప్టెన్‌గా అక్షర్ అభిషేక్ శర్మ, తిలక్‌వర్మ, హార్దిక్ పాండ్యా, దూబె రింకూసింగ్, బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్ జట్టులో ఇషాన్ కిషన్, సంజూ శాంసన్‌కు చోటు టీ20 వరల్డ్‌కప్ జట్టులో గిల్‌కు దక్కని చోటు సుదీర్ఘకాలం తర్వాత జట్టులోకి ఇషాన్ కిషన్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో రాణించిన ఇషాన్‌లు ఉంటారు.

## ఆటో స్టాండ్ స్థలంలో పబ్లిక్ టైలెట్స్ కట్టొద్దు:చల్లూరి దేవదాస్

సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు



**బెల్లంపల్లి డిసెంబర్ 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం సీఐటీయు ఆధ్వర్యంలో ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద ఉన్న ఆటో అడ్డాను పరిశీలించారు. అనంతరం చల్లూరి దేవదాస్ సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ...కాంట చౌరస్తా వద్ద ఉన్న ఆటో అడ్డా గత 20 ఏళ్లుగా ఉందని,ప్రస్తుతం ఈ అడ్డా మీదా సుమారుగా వందలాది మంది ఆటో కార్మికులు ఉన్నారన్నారు.ప్రతిరోజు వేలాది మంది ప్రజలను వారి వారి గ్రామాలకు తరలిస్తుంటారన్నారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు పబ్లిక్ సులబ్ కంప్లెక్స్ ఇదే ఆటో అడ్డా స్థలంలో నిర్మిస్తాం అనడం సరైంది కాదన్నారు. పక్కన కూడా పబ్లిక్ టైలెట్స్ నిర్మించడానికి స్థలం ఉందన్నారు. అందువల్ల మున్సిపల్ అధికారులు పునరాలోచించి ఆటో కార్మికుల జీవోనాపాధిపై దెబ్బతీయకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కట్ట రాజ్ కుమార్ యూనియన్ అధ్యక్షులు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## 72వ పురుషుల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక....




**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** జిల్లా 72వ పురుషుల కబడ్డీ జట్టును ఆదివారం నాడు ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 25 నుండి 28 వరకు కరీంనగర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా కబడ్డీ జట్టు క్రీడాకారులకు కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్ క్రీడా దుస్తులను అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మహేందర్ యాదవ్కు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెట్ క్రీడాకారులు ఖాదర్ భాషా, నాయకులు సిమ్మి సిద్దులు, రాష్ట్ర రెఫరీ మరాఠీ లింగస్వామి, కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్, యాట సందీప్, కరా?కర్, ప్రదీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు రాహుల్ తేజ, ఈశ్వర్ తేజ, చందేశ్వర్, మల్లెల వరుణ్, పూల కళ్యాణ్, వట్టెపు మాధవ్, దళపతి, నిఖిల్, చందన్, దంతరి ప్రసాదరెడ్డి, క్రీడాకారులు, క్రీడ అభిమానులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## భారీగా పెరిగిన రైల్వే చార్జీలు




**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** దేశవ్యాప్తంగా రైలు చార్జీలు ఒక్కసారిగా అమాంతం పెరిగాయి. డిసెంబర్ 26వ తేదీ నుండి పెరిగిన ధరలు అందుబాటులోకి రానున్నాయి. టికెట్ ధరలు పెంచుతున్నట్లు రైల్వే శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించే వారిపై అదన భారం పడుతుంది. ప్రధాన ఎక్స్ప్రెస్ రైల్లోని ఏసి, నాన్ ఏసి తరగతులకు కిలోమీటర్కు రెండు పైసలు చొప్పున ప్రయాణికుల నుండి అదనంగా వసూలు చేస్తారు. టికెట్ల పెంపు ద్వారా రైల్వే శాఖకు 600 కోట్లకు పైగా అదనపు లాభం రానున్నదని అధికారుల అంచన.....

## ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే : బండ శ్రీశైలం...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే.. అని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో సి.పి.ఎం మండల కమిటీ సమావేశం మోగుదాల వెంకటేశం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సి.పి.ఎం పార్టీవార్డు మెంబర్లను ఆయన అభినందించడంతో పాటు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని... ఆయన అన్నారు. సి.పి.ఎం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా క ృషి చేయాలని ఆయన అన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వారి ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు. నేర్మట గ్రామంలో సి.పి.ఎం పార్టీ వార్డు మెంబర్లను గెలిపించినందుకు ఆ గ్రామ ప్రజలకు వారు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎం.పీ.టీ.సీ, జడ్పి.టి.సి ఎన్నికలలో ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడే నాయకులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం, బల్లెం స్వామి తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్యవంతమైన బాలలే రేపటి బలమైన పౌరులు: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.





**వెల్పనూరు, శ్రీశైలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలనియోజకవర్గం వెల్పనూరులో పోలియో రహిత సమాజ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం వెల్పనూరు గ్రామంలోని ఆరోగ్య కేంద్రం వద్ద మరియు వెలుగోడు పట్టణంలోని ఇందిరానగర్ %వీూఖూ% స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందరరేగా ఆయన. పిల్లలకు పోలియోచుక్కల మందు వేశారు. ఆరోగ్యవంతమైన బాలలే రేపటి బలమైన పౌరులుగాఎదుగుతారని, ఆ ఉద్దేశంతో ఈపోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభిం చామని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ సందరరేగా ఆయన తెలిపారు

## కొర్రి అశోక్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్...

– టోర్నమెంట్ ప్రధమ బహుమతి నిర్మల్ టీమ్...

ద్వితీయ బహుమతి రాజు టీమ్...



**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కొర్రి అశోక్ జ్ఞాపకార్థంతో కుటుంబ సభ్యులు ప్రదీప్, చిన్ని, రాజ్ కుమార్, ప్రకాశం, రవీంద్ర, మేఘరాజు, రాకేష్, ప్రశాంత్, లక్మన్న, సంతోషమ్మ, ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రెవరెండ్ విక్టర్ పాల్ పాస్టర్ హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడా సూార్తితో క్రీడలను ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, అంపైర్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు .



**తుగ్గలి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తుగ్గలి లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా ముందుగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలు మాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలించారని అలాంటి పరిపాలన మరలా రావాలంటే జగన్మోహన్ రెడ్డిని మరల మన ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు ఎంపీటీసీ రాజు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచేది కమ్యూనిస్టు పార్టీ

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పేదల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు గ్రామ ఉద్యోగాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అల్లూరి జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలో అంతాడ పంచాయతీ మునసలి గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ ఘన చరిత్ర సిద్ధాంతం కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించేది సిపిఐ అని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు ఈనెల 26తో పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, ఉల్లి సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎరిక్షన్ బాబు

పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దుదాం



**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఆవరణలో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందరరేగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి బంగారు భవిష్యత్తుకు చక్కటి పునాదులు వేసేలా పల్స్ పోలియో కార్యక్రమంతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తూ చిన్న పిల్లల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బయ్య,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి,నాయకులు శనగ నారాయణ రెడ్డి, మంత్రు నాయక్,సత్యనారాయణ గౌడ్,వేగినాటి శ్రీనివాస్,తోట మహేష్ నాయుడు,కొత్తమాసు సుబ్రహ్మణ్యం,షేక్ మస్తాన్ వలి,కందుల నారాయణ రెడ్డి,పేరం రమణారెడ్డి,వార్డు మెంబర్ చేదూరి కిషోర్,జనసేన మండల అధ్యక్షుడు రమేష్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం బారినపడకుండా పోలియో చుక్కలు



**తుగ్గలి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి చిన్నారులను అంగవైకల్యం బారిన పడకుండా చూడొచ్చు. ఆదివారం మామిళ్ళకుంట గ్రామం లో స్థానిక ఎంపీపీ స్కూల్ నందు అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కేంద్రం లో అంగనవాడి టీచర్ శాంతకుమారి, ఆశ కార్యకర్త రాజేశ్వరి తో కలిసి చిన్నారుల కు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయడం ద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టి అంగవైకల్యం రాకుండా చిన్నారులకు బంగారు భవిష్యత్ అందించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఆయా దిల్షాద్ బేగం చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చిన్నారులకు దుప్పట్లు అల్పాహారం అందజేశారు



**చెరుకుపల్లి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాల మేరకు పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు అల్పాహారం పంచిపెట్టిన వైస్సార్సీపీ యువ నాయకులు.... కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టి సెల్ మాజీ కార్యదర్శి చౌటూరి రమేష్,బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ చినిగే సువర?రాజు, అమర్తలూరి ఆనంద్ ప్రసాద్,కట్టుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు...

# జనం గుండెల్లో జగన్...







జననేత జగనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు...

పలు కార్యక్రమాలలో పాల్గొన్న రాజమండ్రి సిటీ ఇంచార్జ్, జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి

మాజీ ఎంపీ మార్గాని భరత్...

రక్త దాన శిబిరం, పేదలకు దుప్పట్లు,

మహిళలకు చీరల పంపిణీ...

వెల్లువెత్తిన జగనన్న అభిమానులు, నాయకులు...

ఆయన సూార్తి తో పేదలకు సాయం అందిస్తా....అందరికీ ఎల్లపుడు తోడుగా ఉంటా బి భరత్

**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ ను ఆపే శక్తి ఎవరికీ లేదని జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గని భరత్ తెలిపారు. సిటీ లో నేడు వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి..కేక్ కట్ చేసి నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం తన వంతు సాయం అందిస్తానని భరత్ ఈ సందరరేగా ప్రకటించారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు వేల మంది వాలంటీర్లకు జీతాలు లక్షల మంది పేదలకు పెన్షన్లు కోట్ల మందికి ఇళ్ల స్థలాలు , ఇంటింటికి రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని భరత్ అన్నారు. అసలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గెలిచిన తరువాత మొఖం చాటేస్తున్న కూటమి ప్రభుత్వం... అమ్మ ఒడి, గోరు ముద్ద, రైతు భరోసా, నాడు నేడు, ఇలా ఎన్నో ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు అంద చేసిన ఘనత మన జగనన్నదే! ప్రతీ పండగ సమయానికి ఆడ పడుచులకు ఏదో పథకం పేరుతో డబ్బు అందచేసిన మన జగనన్న ను 2029 లో తిరిగి గెలిపించుకుని మరల సుస్వరాజ్య స్థాపనకు అందరం కంకణం కడదాము అని భరత్ కోరారు... ధన్వంతరి బ్లడ్ బ్యాంక్ నందు సిటీ యువజన విభాగం అధ్యక్షుడు బిల్డర్ చిన్నా ఆధ్వర్యంలో సుమారు 100 మంది రక్తదానం చేసి జననేత పట్ల తమకున్న ప్రేమను తెలియపరిచారు... కోటగుమ్మం వద్ద ఉమ మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం .... జాంపేట వద్ద సుభాని మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు... మోరంపూడి జంక్షన్ వద్ద 40 అడుగుల జన నేత ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసిన భరత్ అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు మహిళలకు చీరలు పంపిణీ చేసిన భరత్... అక్కడే పోలియో కేంద్రం వద్ద చిన్నారికి పోలియో చుక్కలు వేసిన భరత్ ఈ కార్యక్రమంలో భరత్ తో పాటు మాజీ రాష్ట్ర గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు... అలాగే సిటీ పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొన్నారు...

# అటల్ మోడీ సుపరిపాలన యాత్ర సభ

ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

వాజ్ పేయ్ శత జయంతి సందరరేగా బీజేపీ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది

ప్రతి జిల్లాలో ఆ మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయాలని నిర?యించింది

పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి భారతీయుడికి ఆయన స్ఫూర్తిప్రదాత

ఆయన రాజకీయ ప్రస్థానం, గొప్పదనం గురించి చెప్పేలా మాధవ్ సుపరిపాలన యాత్ర పేరుతో ముందుకు సాగుతున్నారు

వాజ్ పేయ్ విగ్రహాల ఆవిష్కరణ సందరరేగా ఆయన జీవితంలో ఘట్టాల గురించి స్మరించుకుంటున్నారు

వాజ్ పేయ్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మృదుభాషి, స్నేహ భావం కలిగిన వ్యక్తి, అదుతీమైన కవి, గొప్ప రాజనీతజ్ఞుడు




**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయ్.. కు విద్య పట్ల అభిమానం గౌరవం చాలా ఉన్నాయి కళాశాల విద్య అయిన తర్వాత లా ఎడ్యుకేషన్ వైపు వెళ్లాలనే ఆలోచన చేశారులా కాలేజీలో అప్లికేషన్ తీసుకున్న సమయంలో.. వాజ్ పేయ్ తండ్రి కూడా అదే కాలేజీలో ఒకే క్లాస్, ఒకే గదిలో ఉండటం విశేషం తండ్రి ద్వారా ప్రభావితమైన వాజ్ పేయ్ లో కవి కూడా బయటకు వచ్చారు సంకుచితంగా ఆలోచన చేసేవారు ఎప్పటికీ గొప్పవారు కాలేరు.. అని కవిత ద్వారా చెప్పారు వాజ్ పేయ్ ఆలోచన ధోరణి చాలా విశాలంగా ఉండేది కాంగ్రెస్ ఓడిన సమయంలో నెహ్రూ ఫొటోలను తొలగిస్తే.. యధాస్థానంలో పెట్టాలని ఆదేశించిన మహనీయుడు వాజ్ పేయ్ మన గతాన్ని మరిచిపోతే.. మన ఉనికిని కోల్పోయినట్లే అని వ్యాఖ్యానించారు 23 పార్టీలను కలిపి ఏకం చేసి.. ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి వాజ్ పేయ్ విభిన్న ఆలోచనలో ఉన్న పార్టీలను నడపాలంటే పట్టు, విడుపు ఉండాలనే విధానాన్ని వాజ్ పేయ్ అవలంబించారు కాంగ్రెస్ హయాంలో... విదేశాలకు మన ప్రతినిధిగా వాజ్ పేయ్ ను పంపారంటే అదీ ఆయన గొప్పతనం దేశానికి ఎటువంటి సమస్య ఎదురైనా.. పార్టీ కోసం ఆలోచన చేయకుండా భారతీయునిగా ఆలోచన చేసేవారు వాజ్ పేయ్ రెండుసార్లు అధికారాన్ని కోల్పోయినా.. ఆందోళనకు గురి కాకుండా తిరిగి పార్టీ ని నిలబెట్టడంపై దృష్టి పెట్టారు ఒక్క ఓటుతో ప్రధాని పదవి కోల్పోయినా.. విలువలకు కట్టుబడి ఉన్నారు నేటి రాజకీయ నేతలైతే ఆ ఒక్క ఓటును ఎంతకు కొనుగోలుచేయాలని చూసేవారు ఆసమయంలో వాజ్ పేయ్ చేసిన ప్రసంగం అందరికీ ఆదర్శనీయం ఎటువంటి పరిస్థితులు ఎదురైనా.. నిలబడి ఎదుర్కొనే వ్యక్తి వాజ్ పేయ్ బీజేపీకి రెండు సీట్లు వస్తే... వాజ్ పేయ్ ను అవహేళన చేశారు వాజ్ పేయ్ తన జీవితాన్ని బీజేపీకి అంకితం చేశారు ఆయన కృషి వల్లే నేడు బీజేపీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చింది పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలని వాజ్ పేయ్ ని చూసి నేర్చుకోవాలి భారతదేశం అభివృద్ధి కోసం అనేక కీలక నిర?యాలు చేశారు జాతీయ రహదారుల విస్తరణ, గ్రామాల అభివృద్ధి చేశారు రోడ్ల నిర్మాణం దేశ నిర్మాణానికి పునాది అని ఆయన గుర్తించారు రైతులు తమ ఉత్పత్తులను పొలం నుంచీ మార్కెట్ కు తీసుకు వెళ్లే ఉపాయం ప్రొక్రాన్ అణుపరీక్షలు పూర్తి చేసి... దేశం గొప్పతనం గురించి చెప్పారు అనేక మంది హెచ్చరికలు చేసి భయపెట్టినా వెనక్కి తగ్గలేదు నేడు మోడీ ఆత్మనిరర్ భారత్ అని అంటున్నారంటే అది వాజ్ పేయ్ ఇచ్చిన స్ఫూర్తే వాజ్ పేయ్ భారతమాత ముద్దుబిడ్డ.. ఆ మహనీయుడి విగ్రహం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసుకోవడం ఆందంగా ఉంది ఆయన వ్యక్తిత్వం, వ్యకృత్వం, కతృత్వం, మిత్రృత్వం, నేతృత్వం.. ఈ ఐదు కలయికే వాజ్ పేయ్ గొప్పతనానికి నిదర్శనం నందమూరి తాకరరామారావు బిడ్డ అని నన్ను పరిచయం చేస్తే.. స్వామీజీ బిడ్డ అని సంబోధించారు మా నాన్న గారిని స్వామీజీ అని వాజ్ పేయ్ పిలిచేవారు ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. వాజ్ పేయి ఆలోచనలు, ఆశయాలు ముందుకు తీసుకువెళ్లాలి: కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ దేశం కోసం.. సిద్ధాంతం కోసం పాటుపడిన వ్యక్తి వాజపేయి: కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ రాహుల్ గాంధీ పై విరుచుకుపడ్డ ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్లి ఓటు చోరీ పేరు తో చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తూర్పారబట్టారు వాజపేయి కాలంనుండి కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పై విమర్శలు వర్షం కురిపించారు.

# ఘనంగా మాజీ సిపిఎం వైఎస్ జగన్ 53వ జన్మదిన వేడుకలు



జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి పవన్ కల్యాణ్ కు లేదు

ఎమ్మెల్యే చంద్రశేఖర్ 53 కేజీల భారీ కేక్ కటింగ్

**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ అధినేత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరన్నటాయి. పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద ఆదివారం నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే 53 కేజీల భారీ కేక్ కట్ చేసి జననేత,అభివృద్ధి ప్రదాత,పేద ప్రజల నాయకుడు జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపించి,గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం,విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేసి పేద ప్రజల గడప వద్దకు పాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికె దక్కిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది వైసీపీ ప్రభుత్వం అన్నారు. వైసీపీ ప్రభుత్వం పాలించిన ఐదు సంవత్సరాల సమయంలో జగనన్న చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసారని అన్నారు. కానీ 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు ప్రచారాలు తప్ప చెప్పుకోవడానికి ఒకటైన మంచి చేసారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి డబ్బులు దోచుకునేందుకు పాలన చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలోనే మీ పాలనపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు. ఈప్పటికప్పుడు ఎన్నికల జరిగిన రాష్ట్రంలో కూటమికి 33 సీట్లు మాత్రమేనని వైసీపీ 142 సీట్లతో అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఇది కూటమి ప్రభుత్వ పాలన తీరని విమర్శించారు. అధికారం ఉందికదా అని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నోటికి వచ్చిన మాటలతో తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి పవన్ కల్యాణ్ కు లేదన్నారు. డిప్ప కటింగ్ వేసుకొని రోజు ఒక వేషంలో ఉండే నువ్వా మా నాయకుడి గురించే మాట్లాడేది అంటూ ప్రశ్నించారు. అధికారాన్ని మాటున పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఎవరినైనా వదిలిపెట్టి ప్రసక్తే లేదని,2029 లో వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అనంతరం అన్నదానం,ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు,పండ్లు అందజేశారు. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంత కిరణ్ గౌడ్,పుల్లలచెరువు వైస్ ఎంపిపి లింగంగుంట్ల రాములు,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి రెడ్డి,మండల కన్వీనర్లు ముసలా రెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,కృషా?రెడ్డి,సర్పంచులు అరుణ బాయి,సుబ్బారెడ్డి,రమేష్, నాయకులు కందూరి కాశి విశ్వనాద్,సురె రమేష్,ఇమ్మడిశెట్టి సుబ్బారావు,జెబిల్,సింగా ప్రసాద్,కొర్రపోలు జయరావు,కరుణాకర్,రాంబాబు,చెన్నకేశవులు,వెంకటేశ్వర రెడ్డి,పొలిరెడ్డి,రాజ్ కుమార్,గురు ప్రసాద్,సురె శ్రీనివాస్,మహిళ నాయకులు ఉడుముల అరుణ,సరళ కుమారి,వైసీపీ వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## మజ్జి ఆధ్వర్యంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు అన్నపూర?ం పేటలో మాజీ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం మరియు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందరరేగా కేక్ కట్ చేసి అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలించారని అలాంటి పరిపాలన మరలా రావాలంటే జగన్మోహన్ రెడ్డిని మరల మన ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మాధవి, రాము, సన్యాసమ్మ, సత్యవతి, బాబ్జి, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 22-12-2025

# నేడు జాతీయ గణిత దినోత్స వం...

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** భారత దేశం లో డిసెంబర్ 22 రోజు జాతీయ గణిత దినోత్సవం కవి,లెక్చర్ ఉమాశేషారావు వైద్య జరుపుకుంటారు. ఈ రోజు ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రవేత్తశ్రీనివాసరామానుజన్ గారిజన్మదినం ,గణితశాస్త్రా నికి ఆయన చేసిన సేవలకు గుర్తు చేసుకోవడం కోసం ఈ దినోత్సవం నిర్వహిస్తారు. శ్రీనివాస్ రామానుజన్ గారు 1887 డిసెంబర్ 22 వ తేదీన తమిళనాడు లోని ఈ రోడ్ జన్మించారు. పేద కుటుంబం లో పుట్టిన గణితం పై ఆయన కు అపారమైన ప్రతిభ ఉండేది పాఠ్యపుస్తకాలు లేకున్నా అతి క్లిష్టమయిన గణిత సూత్రాల ను ఆవిష్కరించి ప్రపంచ గణి త మేధావుల ద ృష్టిని ఆకర్షిం చారు. ఆయన చేసిన పరిశో ధనలు,సంఖ్యసిద్ధాంతం,అనంత శ్రేణులు,బీజగణితం వంటి సూత్రాలు అనేక రంగాల్లో ఉప యోగపడుతున్నాయి. గణిత శాస్త్రం దైనందిన జీవి తంలో గణిత సూత్రాలు ఎంతో ఉప యోగపడతాయి. లెక్కలు,కొలతలు,సమయం, వ్యాపారం, విజ్ఞానం,సాంకేతిక రంగం అన్ని గణితం పై ఆధార పడి ఉన్నా యి. మనలోతార్కికఆలోచన,నైపుణ్యంపెంపొందిస్తుంది. అందుకే విద్యార్థుల భవిష్యత్తు కు గణితంఅత్యంతఅవసరం. జాతీయ గణిత దినోత్సవం సంద ర్భంగా పాఠశాలలు, కళాశా లల్లో ఉపన్యాస,సెమినర్లు నిర్వహిస్తారు రామానుజన్ ప్రతిభను చాటి చెప్పడం ఈ రోజు ఉద్దేశం. 1914లో మార్చి మార్చి 14న ఇంగ్లాండ్ ప్రయాణం అయ్యాడు శాఖాహారపు అలవాట్లు గల రామానుజన్ ఇంగ్లాండులో స్వయంపకం చేసుకునేవాడు సరిగా తినకపోవడం వల్ల నిరంతర పరిశోధనల వల్ల కలిగిన శ్రమ వల్ల ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల చాలా తీవ్రమైన పరిశ్రమ చేసి 32 పరిశోధన పత్రాలు సమర్పించాడు శరీరం క్రమంగా వ్యాధిగ్రస్తం అయింది తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నప్పుడు కూడా హార్టీకి 1729 సంఖ్య యొక్క ప్రత్యేకతను తెలియజేపి ఆయన ఆశ్చర్య చెక్కుతుంది చేశాడు ఈ సంఘటన గురించి పార్టీ ఇలా చెప్పాడు నేను ఓ సారి రామానుజన్ ను చూసేందుకు టాక్స్ లో వెళ్లాను దాని నెంబర్ 1729 ఈ నెంబర్ చూడడానికి డల్గాకనిపిస్తుంది ఇది దుశ్శాఖానమేమి కాదు కాదు అని అని అన్నాను అతడు కాదు ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్య రెండు సంఖ్యల గణాల మొత్తాన్ని రెండు వేరు వేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నది అని అన్నాడు వీటిని టాక్స్ క్యాప్ సంఖ్యలు అంటా రుఆయనకున్నఅభివాజ్యమైన అంకితభావానికి ఇది నిద ర్శనం రామానుజన్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 1919లో మార్చిలో భారత దేశానికి తిరిగి వచ్చాడు. బొద్దు గా కొంచెం నల్లగా కనిపించే రామానుజన్ ఇంగ్లాండ్ నుంచి పాలిపోయి అస్తిపంజరం వల్లే తిరిగి రావడం చూసి ఆయన అభిమానులు చలించి పోయా రు. అనేక రకాల వైద్య వసతు లుకల్పించినఆయనకోలుకోలేక పోయాడు దాంతో ఆయన 1920 ఏప్రిల్ 26న పరమ పదించాడు శుద్ధ గణితంలో నంబర్ థియరీలోనూ ఇతని పరిశోధనలు స్ట్రింగ్ థియరీ క్యాన్సర్ పరిశ్రమల వంటి ఆధనికవిషయాల్లోఉపయోగప డుతూ ఉన్నాయి రామాను జన్ చివరి దశలో మ్యాక్ టీట ఫంక్షన్స్ పై చేసిన పరిశోధనలు చాలా ప్రసిద్ధమైనవి ఆయన ప్రతిపాదించిన కొన్ని అంశాలు కొన్ని ఇప్పటికి అపరిస్కృతం గానే ఉన్నాయి. గణిత శాస్త్రం లో ఆయన అపార మేధావిగా ప్రపంచం గుర్తిస్తూనే ఉంది.

## పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతీ పౌరుడి బాధ్యత

– టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్





**రాజమహేంద్రవరం, డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పల్స్ పోలియో కార్యక్రమం సందరరేగా స్థానిక 50వ వార్డులో లాలా చెరువు హై స్కూల్ మరియు హోమియో డిస్పెన్సరీలలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రతి తల్లిదండ్రులు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పిల్లల నిండు జీవితానికి తల్లిదండ్రులు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల పక్కన ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ (యూహెచ్‌సీ)లో పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ పోలియో చుక్కలు ఐదేళ్లలోపు పిల్లలను పోలియో వైరస్ నుంచి రక్షిస్తాయని సూచించారు. ఇది భారతదేశంలో పూర్తిగా అంతరించడానికి ప్రభుత్వం నడుపుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. నగరంలో 153 బూతుల్లో, రాష్ట్రవ్యాప్తంగా 38,267 బూత్‌లలో 54 లక్షల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. 22, 23 తేదీల్లో ఇంటింటికీ బ ృందాలు వెళ్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి రాంబాబు, అనసూరి శ్రీనివాస్, బర్ల గిరిజ, స్వాతి సత్యనారాయణ, ధర్మ, దాస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి పొందిన శ్రావిక.....



**రాజపేట డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితపురం ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్ట్ లో మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మోత్కుపల్లి శ్రావిత మొదటి బహుమతి పొందారు. ఈ సందరరేగా రాజపేట మండల గణితఫోరం కన్వీనర్ పి రాంప్రసాద్ మొదటి బహుమతిని శ్రావికకు అందజేశారు. ఈ సందరరేగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుస్సా రమేష్ విద్యార్థినీ అభినందించారు. డిసెంబర్ 30న జిల్లా స్థాయిలో జరిగే గణిత పోటీ పరీక్షలకు అర్హత సాధించిందని అన్నారు. శ్రావికను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందించి, ఆశీర్వదించారు....

## కుక్ కమ్ హెల్పర్స్ వంటల పోటీలు....



**జనగామ డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** జిల్లా విద్యాశాఖ జనగామ ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లాలోని వివిధ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కుక్ కమ్ హెల్పర్స్కు వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన కుక్ కమ్ హెల్పర్స్ ఉత్సాహంగా పాల్గొని, ఆహార భద్రత, పరిశుభ్రత, ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పోషక విలువలు గల రుచికరమైన వంటలను తయారు చేశారు. ప్రతి మండలం నుండి వచ్చిన సభ్యులు తమ ప్రత్యేకతను చాటే విధంగా వివిధ రకాల కూరగాయలతో స ృజనాత్మకమైన వంటలను అక్కడికక్కడే వంట చేశారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ విద్య విద్యార్థులు వండిన ఆహారాల పదార్థాలను న్యాయ నిర?యితలు విజేతలుగా ఎంపిక చేశారు. పోటీల ఫలితాలలో మొదటి స్థానం లక్ష్మీ, రెండవ స్థానం సుజాత, మూడవ స్థానం హస్తియా లు ఎందుకయ్యారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన పథకం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ ప్రధాన ఉపాధ్యాయులు ఎం కనకయ్యలు పర్యవేక్షించారు. ఇంచార్జి ఉమాదేవి, నలిని (ఆపరేటర్), ప్రశాంత్ తదితర సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క ృషి చేశారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని లక్ష్యంతో ఇలాంటి ప్రోత్సాక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు...

## ముదిరాజులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పిలుపు...



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన ఎన్నికలలో గెలిచిన ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలక ృష? శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బెదరబోయిన యాకమ్మ వెంకటేష్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధించడానికి ఆయన హర్షిస్తూ, ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. సందరరేగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందాల్సిన ఆవశ్యకతను వివరించారు. ముదిరాజులు ప్రస్తుతం అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో ముదిరాజులు అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందేందుకు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## అప్పుల బాధతో భార్యకు, బిడ్డకు విషం ఇచ్చి తాను కూడా విషం తాగి ఆత్మహత్య చేసుకున్న భర్త



**డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో విషాద ఘటన భర్త శ్రీహర్ష, భార్య రుక్మిణి మ ృతి.. కూతురి పరిస్థితి విషమం.. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స వ్యాపారంలో నష్టం రావడంతో అప్పుల పాలు అయ్యానని.. నమ్మిన స్నేహితులు, బంధువులు వేధించారని లేఖ రాసిన శ్రీహర్ష తన మ ృతికి నలుగురు వ్యక్తులు కారణమని వారిపై చర్య తీసుకోవాలని పోలీసులను అభ్యర్థిస్తు లేఖ తనను, తన భార్య, బిడ్డను ఒకే పాడె పై ఉంచి దహనం చేయాలని లేఖలో పేర్కొన్న శ్రీహర్ష కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరు కురుమలు

కురుమలు అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందినప్పుడే కురుమ జాతి ముందుకు వెళుతుంది....

ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి...





**భువనగిరి డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** నమ్మకానికి, విశ్వాసానికి నిలయంగా నిలిచే కురుమలు అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందినప్పుడే కురుమ జాతి ముందుకు వెళుతుందని ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కురుమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర? గిరి ఆలయం సమీపంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 45వ దసరా, దీపావళి సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా గల కురుమలు అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో కురుమలు అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్, గ్రూప్ 2 లలో ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందరరేగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన కురుమలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్, ఎగ్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులను సన్మానించిన సోమేశ్వర రైతు సంఘం



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గా విజయం సాధించి నేడు పదవి బాధ్యతలు స్వీకరించనున్న బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, ఉప సర్పంచ్ గొట్టం విజయేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఆదివారం నాడు సోమేశ్వర స్వామి రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ బైరి రమేష్ గౌడ్ నేత ృత్వంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా పాలన సాగించి, ప్రజల మండలాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే, ప్రజల హృదయాలలో నిలవాలి

పదవి స్వీకరణ చేయనున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు

అఖండభూమి న్యూస్ శుభాకాంక్షలు....



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో బరిలోకి దిగి విజయం సాధించిన విజయతలకు అఖండభూమి న్యూస్ తరపున శు భాకాంక్షలు. అనేక వ్యయ ప్రయోగాలకు ఓర్చి విజయం సాధించిన అభ్యర్థులు తమ గ్రామాల అభివ ృద్ధి ధ్యేయంగా పనిచేసే, ప్రజల హ ృదయాలలో సుస్థిర స్థానం సంపాదించాలని కోరుకుంటుంది. యువ సర్పంచులు పంచాయితీ చట్టాలపై అవగాహన పెంచుకొని, పాలనపై పట్టు సాధించాలి. తెలంగాణలోని గ్రామపంచాయతీ ప్రతినిధుల (సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల) హక్కులు, నిధుల కేటాయింపుల వివక్ష, సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) వినియోగంపై తుది సారాంశం పై స్పష్టమైన అవగాహన ఉండాలి అని అఖండభూమి న్యూస్ కోరుకుంటుంది....

## కురుమ యువజన సంఘం ఎన్నిక..



**రాజపేట డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బంధువుల గ్రామంలోని బీరప్ప అసోసియేషన్ కమిటీ ఆదివారం నాడు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జెట్ట శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బాల్దే శ్రీకాంత్, మరల కరుణాకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## జన హృదయ నేత వై ఎస్ జగన్, వైసిపి కోఆర్డినేటర్: ముద్రగడ గిరిబాబు



**ప్రత్తిపాడు: డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** జనహ ృదయనేత సకల వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన నాయకుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జనం గుండెల్లో నిలిచిపోయారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఒమ్మంగి గ్రామం లో మండల కన్వీనర్ రామిశెట్టి నాని ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మల భవాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పన గంగారావు,ఎంపీటీసీ సాధనాల అప్పారావు, ఉప సర్పంచ్ కొప్పన వెంకన్నబాబు, షేక్ ఇస్మాయిల్, పలివెల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జేగురుపాడు గ్రామంలో సర్పంచ్ శ్రీ స్టాలిన్ గారి ఆధ్వర్యంలో జననేత జగన్ అన్న జన్మదిన వేడుకలు

మాజీజి







**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి ,నవరత్నాల స ృష్టికర్త శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదినం సందరరేగా జేగురుపాడు గ్రామంలో స్టాలిన్ యువసేన ఆధ్వర్యంలో, అలాగే జగనన్న కాలనీలో స్థానిక యువత ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడియం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ శ్రీ స్టాలిన్ గారు... అనంతరం భారీ కేక్ కట్ చేసి మాజీ సీఎం జగన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా స్టాలిన్ గారు మాట్లాడుతూ అనేక సంక్షేమ అభివ ృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని నడిపించిన గౌరవ మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు మరిన్ని జన్మదిన వేడుకలు చేసుకోవాలని ప్రజలందరి ఆశీస్సులు వారికి ఎల్లప్పటికీ ఉండాలని కోరుతున్నామని 2029లో ఆయన నాయకత్వంలో వైసీపీ పార్టీని గెలిపించి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజలంత దీవించాలని కోరారు.... ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి మోహన్,మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా బుజ్జి, బళ్ల అన్నవరం,శాకా కిరణ్, బుడ్డిగ లక్ష్మణరావు, మారిశెట్టి నాగన్న, అంగర రాజు, చంద్రగిరి శంకరం, పినిశెట్టి దుర్గా ప్రసాద్, స్థానిక యువత, జగన్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు దుస్తులు అందజేత



**చెరుకుపల్లి , డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** సమాజంలోని పేద ,వెనుకబడిన వర్గాల చిన్నారులను ఆదుకోవడమే న్యూ లైఫ్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ గుండాల రవి అన్నారు. క్రిస్మస్ సందరరేగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన చెరుకుపల్లి హరిజనవాడలో చిన్నారులకు ఉచితంగా దుస్తులను అందజేశారు. పేద కుటుంబాల్లోని చిన్నారులను ఫౌండేషన్ తరపున ఆదుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఫౌండర్ గుండాల రవి తెలిపారు. ఈ సందరరేగా 60 మంది చిన్నారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుండాల మోహన్ రావు, గుండాల దానియేలు ,కంచర్ల సుధాకర్, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2022/84042"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా జి. లలితాధనలక్ష్మి మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమములో వినాయకకౌత్వం, ఆనంద నర్తన గణపతిం, మూషికవాహన, , శివాష్టకం తదితర గీతాలకు, అష్టకాలకు అక్షయ, వర్షిత, నాగవైష?వి, శ్రావ్య, లిఖిత, ప్రశాంతి, వైశాలి, తేజస్విని, భవ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

## అంగవైకల్యం బారినపడకుండా పోలియో చుక్కలు





**పుల్లల చెరువు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి చిన్నారులను అంగవైకల్యం బారిన పడకుండా చూడొచ్చు. ఆదివారం పుల్లలచెరువు మండల డాక్టర్ శ్రీనాథ్ అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కేంద్రం లో అంగనవాడి టీచర్స్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీనాథ్ తో కలిసి చిన్నారుల కు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ... చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేయడం ద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టి అంగవైకల్యం రాకుండా చిన్నారులకు బంగారు భవిష్యత్ అందించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శ్రీనాథ్ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారుల భవితకు 'రెండు చుక్కలు' రక్ష: ఎంపీపీ తోట రవి, తోట గాంధీ



**డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** భావి భారత పౌరులైన చిన్నారులను పోలియో మహమ్మారి నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని,ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు పిలుపునిచ్చారు. ఆదివారం కిర్లంపూడి మండలం వీరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని,స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు పోలియో పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎందరో చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో నరకయాతన అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పడిన ఆ ఇబ్బందులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం,స్వఛరేద సంస్థలు కలిసి ఈ పోలియో నిర్మూలనను ఒక నిరంతర యజ్ఞంలా కొనసాగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వారు స్పష్టం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం ఒక బిడ్డ జీవితాన్ని చీకటిమయం చేస్తుందని,అందుకే ప్రతి ఇంట్లో ఉన్న చిన్నారికి చుక్కల మందు వేయించి రక్షణ కవచం కల్పించాలని హితవు పలికారు.

## రెండు చుక్కలు పోలియో మహమ్మారి నుండి రక్షణ పొందండి

పుల్లలచెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవింద్





**పుల్లల చెరువు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఎంతో ప్రమాదకరమైన పోలియో బారిన పడకుండా చిన్నారుల తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందుఅన్నారు. డిసెంబర్ 21 దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా పుల్లలచెరువు మండలం ఐటివరం గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పలు ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన కూటమి శ్రేణులతో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొట్ల గోవింద్ మాట్లాడుతూ గతంలో పోలియో వ్యాధి పట్ల అవగాహన లేక వందలాదిమంది పోలియో బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో బాధపడేవారు ఉన్నారు. దీనిని నిర్మించడానికి నిరంతర ప్రక్రియగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు, వైద్యశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు..

## వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నాతవరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా నాతవరం ఎస్సీ కాలనీలో జగన్మోహన్ రెడ్డికి కేక్ కట్ చేసి మందు గుండి సామాగ్రితో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి సీట్లు పంచారు అనంతరం నాతవరం గ్రామం వార్డు సచివాలయం ఎదురుగా గల అంకుల్ రెడ్డి జిమెయిల్ స్టాచ్ ప్రాంగణంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టి మందు గుండి పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాతవరం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూర్తి నాతవరం గ్రామ సర్పంచ్ గొలగని రాణి జడ్పిటిసి కాపారపు అప్పల నరస ఉపసర్పంచ్ కనుక అప్పలరాజు చెక్క జోగిరాజు పోలిరెడ్డి సేన రాజు తానారిలోవ అంకంరెడ్డి వెంకటరమణ అప్పిరెడ్డి మహేష్ పూలుపర్తి రాదా కంభేవంశీ సింగంపల్లి గణేష్ గుడివాడ రమణ చింతకాయల రాము పోలిరెడ్డి అర్జున్ తమ్మిశెట్టి కోటేశ్వరరావు లంక రాంబాబు కాళ్ల రమణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జనం గుండెల్లో జగన్...

జననేత జగనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు..

వెల్లువెత్తిన జగనన్న అభిమానులు, నాయకులు...

ఆయన స్ఫూర్తి తో పేదలకు సాయం అందిస్తా.. మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు



**పుల్లలచెరువు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలో వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద శాసనసభ్యులు తాటిపత్రి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన ప్రియనేతమా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పుల్లల చెరువు సెంటర్ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ ను ఆపే శక్తి ఎవరికీ లేదని పుల్లలచెరువు వైయస్సార్సీపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు తెలిపారు. సిటీ లో నేడు వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి..కేక్ కట్ చేసి నిరుపేదలకు కేక్ పంపిణీ చేశారు .తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం తన వంతు సాయం అందిస్తానని దోమకాల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ప్రకటించారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు వేల మంది వాలంటీర్లకు జీతాలు లక్షల మంది పేదలకు పెన్షన్లు కోట్ల మందికి ఇళ్ల స్థలాలు , ఇంటింటికి రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు అన్నారు. అసలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గెలిచిన తరువాత మొఖం చాటేస్తున్న కూటమి ప్రభుత్వం... అమ్మ ఒడి, గోరు ముద్ద, రైతు భరోసా, నాడు నేడు, ఇలా ఎన్నో ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు అంద చేసిన ఘనత మన జగనన్నదే! ప్రతీ పండగ సమయానికి ఆడ పడుచులకు ఏదో పథకం పేరుతో డబ్బు అందచేసిన మన జగనన్న ను 2029 లో తిరిగి గెలిపించుకుని మరల సుస్వరాజ్య స్థాపనకు అందరం కంకణం కడదాము అని అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు కోరారు... ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధూమకాల వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రెటరీ ఆర్గనైజర్ కొర్లకుంట జానకి, ఎంపీపీ రాములు, వైయస్సార్ సిపి టౌన్ అధ్యక్షులు ఖాసిం వలి, కంచర్ల దినేష్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# రాష్ట్ర విభజన జరిగి 12ఏళ్లు కావొస్తున్నా ఆంధ్రులను తలుచుకుంటు రాజకీయాలు సాగించటం సిగ్గుగా అనిపించటం లేదా !

తెలంగాణా అమర వీరుల కుటుంబాలకు న్యాయం చేయకుండా ఆంధ్ర పదాన్నే పదే పదే జపించటం చేతకాని తనమా ! కదా !

కేసీఆర్ రాజకీయ వారసులతో తెలంగాణా ఆస్తిత్వం ప్రతిష్టను కోల్పోతుందా !

కొంతమంది ద్రోహులు తెలంగాణా ఉద్యమ పదంను ఉపాధి మార్గాలుగా మార్చుకుంటున్నారు .

మేడా శ్రీనివాస్, ఆరోపణ చేసారు ,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..



**రాజమహేంద్రవరం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణాను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిస్తే ఆ రాష్ట్రం తెలంగాణాలో అంతరాగేం కాకుండా పోతుందా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్త పరిచారు. తెలంగాణా లో కొంతమంది కేసీఆర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఆ రాష్ట్రంను కల్లోలిత ప్రాంతంగా మార్చే కుట్రలు చేస్తున్నారు . రాష్ట్ర విభజన తెలంగాణా ప్రజల ఆకాంక్ష . ఎందరో తెలంగాణా బిడ్డల ఆత్మ బలిధానలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకు నేడు కావలిసింది అభివృద్ధి , ఉద్యోగ , ఉపాధి మార్గలని గ్రహించాలి . తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది విద్యార్థుల ఉద్యమ పోరు బాట , కవులు , కళాకారుల ఉత్సాహం , అమర వీరుల త్యాగాలు అంతేగాని కేసీఆర్ విద్రోహ చర్యలు కాదన్నారు . కేసీఆర్ బాటలో కుమార్తె కవిత , పృద్విరాజ్ వంటి కొంతమంది ఈ మధ్య కాలంలో సామాజిక విద్వాశాలకు ఊతం ఇస్తు సొంత ప్రయోజనాల కోసం తెలంగాణా ఉద్యమ పదంను అడ్డుపెట్టుంటున్నారు . కవులకు , కళాకారులకు పుట్టినిల్లు అయిన తెలంగాణా నేలపై సంగీత విధ్వంసకులు, ప్రముఖ గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్టను అడ్డుకుంటాం అంటు మతి చెలించిన ప్రకటనలతో పవిత్ర తెలంగాణా ఆస్తిత్వాన్ని నిర్వీర్యం చేస్తు ఆ రాష్ట్ర ప్రతిష్టను మంటగాలిపే కుట్రలకు ఆజ్యం పోస్తున్నారు . తెలంగాణా ప్రభుత్వం కవిత , పృద్విరాజ్ మాటలను అస్సలు పట్టించుకోకుండా బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్టను దిగ్విజయంగా జరిపించారు . ఒక మాజీ ఉప రాష్ట్రపతి, గవర్నర్ చేతులు మీదుగా ఆవిష్కరించిన విగ్రహ ప్రతిష్టను వివిధ సొంత వేదికల ద్వారా ఎప్పుడైనా కూల్చేస్తాం అనే విధంగా ఉన్మాద ఉపన్యాసాలు గుప్పిస్తున్న పృద్విరాజ్ , కవిత తదితరులపై ఆ రాష్ట్ర పజలే గుర్రు మంటున్నారు . శాంతి భద్రతలను కాపాడే దిశగా తెలంగాణా సర్కార్ అలాంటి వారిపై చర్యలకు సిద్దపడాలని ఆయన కోరారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 12 ఏళ్లు కావొస్తున్నా ఇంక కొంతమంది కేసీఆర్ వారసులు ప్రతి విషయాన్ని ప్రాంతీయ ఉన్మాద తత్వంతో ఆంద్రోళ్ళు విగ్రహాలు పెట్టకూడదు . ఆంద్రోళ్ల ఎదుగుదలను సహించం అంటు ఆ కిరాయి ఉన్మాదుల చర్యలు ఉంటున్నాయి . వారి నేర భయాన్ని రాష్ట్ర సమస్యగా చూపించటానికి సిగ్గు అనిపించకపోవటం బాదాకారం . ఆంధ్ర – తెలంగాణా ప్రజల మధ్య విబేధాలు సృష్టించి గద్దె నెక్కిన కేసీఆర్ ను నేడు ప్రజలే బొందపెట్టారనే నిజాన్ని కవిత, పృద్విరాజ్ లు తెలుసుకోవాలన్నారు . రాష్ట్ర విభజన కేసీఆర్ బాగుపడటానికి మాత్రమే ఉపయోగపడింది . ఆంధ్ర – తెలంగాణా ప్రజల మధ్య ఐఖ్యతను సాధిస్తేనే తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉన్నత స్థానాలకు చేరుకుంటారు . గొప్ప అభివృద్ధిని సాధించగలరని పృథ్వీ లాంటి వారు తెలుసుకోవాలన్నారు . కిరాయి మాటలతో , ఉన్మాద చేష్టలతో ప్రతి సమస్యకు ఆంద్రోళ్ళు అని వివాదస్పంద వ్యాఖ్యలు చేస్తే తెలంగాణా పౌరులే వారికి బుద్ది చెబుతారన్నారు . సోయ లేని మాటలతో దశబ్ద కాలం పైభడినా కేసీఆర్ మూలాలు పృద్విరాజ్ వంటి వారి రూపంలో పుట్టుకోస్తున్నాయంటే ముందు ముందు భవిష్యత్ కన్నా వివాదాల తోనే రెండు తెలుగు రాష్ట్రాల భవిష్యత్ అంతరించిపోతుందాన్నారు . తెలంగాణా ప్రజలు అంటే ఆంధ్రులకు ఎంతో మక్కువని , పృద్వి వంటి కిరాయి ఉన్మాదుల కారణంగా ఇరు రాష్ట్రాల మధ్య రోజు రోజుకు వివాదాలు పెరుగుతున్నాయని , రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రాంతీయ ఉన్మాదన్నే ప్రోత్సహస్తే ప్రజలే గుణపాఠం చెప్పే పరిస్థితులు ఉత్పన్నమవుతయాన్నారు. బీహార్ మూలలతో కేసీఆర్ తెలంగాణా ప్రజలను మాయ చేసి ఆ రాష్ట్ర ఆస్తిత్వన్ని దోచుకున్నారు . అధికారం లేక కేసీఆర్ పృద్వి రాజ్ వంటి కిరాయి నేతలను ప్రోత్సహస్తున్నారు . తెలంగాణా బిడ్డలు క్షమించాలి . పృద్విరాజ్ , కవిత వంటి కిరాయి ఉద్యమాలను రెచ్చగొట్టే వారికోసం కొంత ఘాటుగా స్పందించాల్సి వస్తుందనన్నారు . తెలంగాణా ప్రజల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని ప్రతి ఆంధ్రుడు గౌరవిస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తున్నారు . తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం కోసం అమరులైన ఆ అమరుల కుటుంబాలకు నేటి వరకు న్యాయం చేయలేదన్నారు . ఆ త్యాగాలను కేసీఆర్ ఖాతాలో వేసుకుని ఉద్యమ త్యాగాల చారిత్రిక వాస్తవాలను తప్పుగా దారి మళ్ళించారు . అమరుల త్యాగాల కోసం ఎన్నడు ప్రశ్నించని పృథ్విరాజ్ , కవితలు నేడు కిరాయి మాటలతో ప్రజల మధ్య ఆగాదాలను సృష్టిస్తు అగ్గి రాజేస్తున్నారు . తెలంగాణా ఆస్తిత్వానికే నిజాం చరిత్ర చెడు సంకేతం . నిజాం వారసత్వన్ని పుణికి పుచ్చుకున్న రజాకార్లు , ఖాసీం రజ్వి ల మూలలను , వారి పేర్లు ను తొగించుకే వాటిపై దృష్టి సారిస్తేనే నాడు నష్ట పోయిన వారి ఆత్మలు శాంతిస్తాయి . ఎప్పుడు ప్రతి కారణాన్ని రాజకీయ లబ్ది పొందే విధంగా ఆంద్రోళ్ళు అని విబేధాలకు అగ్గి రాజేస్తు పోతే కొన్నాళ్లకు తెలంగాణా పౌరులే ఈ రజాకార్ వారసులకు బుద్ది చెప్పే రోజులు వస్తాయన్నారు . కొంతమంది దళారులు తెలంగాణా ఉద్యమ పదాన్ని సొంత ఉపాధి మార్గంగా మార్చుకుంటున్నారన్నారు . రేవంత్ రెడ్డి , చంద్రబాబు , బిజెపి వాళ్ళు హైదరాబాద్%ట% ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే కుట్ర చేస్తున్నారు అంటు ప్రజల్లో అలజడి రేకేస్తున్నారు. యు. టి అయ్యితే జరిగే నష్టం ఏమిటి ! అభివృద్ధి భాగంలో అవసరానికి మేరకు యు. టి చేస్తే దాని మూలంగా తెలంగాణా రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి . తద్వారా తెలంగాణాలో మరో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెండటానికి అవకాశాలు వున్నాయి . యు. టి. అయితే కరీంనగర్, వరంగల్, ఖమ్మం వంటి ప్రాంతాలు , ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలు విస్తృతంగా అభివృద్ధి చెందే అవకాశాలు వున్నాయి . ఆ నిజాలను కప్పిపుచ్చి ప్రజలను మాయ చేసే విధంగా అబద్దాలు చెప్పటం ఎంత వరకు న్యాయమో చెప్పాలి . రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అక్కరకు లేని వివరాలు పెంచి వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవటమే అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హితవు పలికారు . సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ డి వి రమణ మూర్తి , సిమ్మా దుర్గారావు , ఎమ్. డి హుస్సేన్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్ , దుడ్డే త్రినాద్ , దోషి నిషాంత్ , యర్రా బాల మురళి కృష? , చల్లా సాంబశివరావు , మాసా సుభద్ర , మాసా అప్పాయమ్మ , పాండ్రంగి ఈశ్వర్ , అడపా శేషగిరి , చల్లా అఖిల్ , తదితరులు పాల్గొనియున్నారు.

## పోలియో మహమ్మారి నుండి రక్షణ పొందండి-రాష్ట్ర ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ



**ప్రత్తిపాడు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** ఎంతో ప్రమాదకరమైన పోలియో బారిన పడకుండా చిన్నారుల తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ అన్నారు. డిసెంబర్ 21 దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా శంఖవరం మండలం కత్తిపూడిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పలు ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన కూటమి శ్రేణులతో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోలియో వ్యాధి పట్ల అవగాహన లేక వందలాదిమంది పోలియో బారిన పడి జీవితాంతం అంగవైకల్యంతో బాధపడేవారు ఉన్నారు. దీనిని నిర్మించడానికి నిరంతర ప్రక్రియగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,శంఖవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్,కూటమి నాయకులు గాబు కృష?మూర్తి,కేలంగి జన,రౌతు శివ,కొయ్యా రమణ,కంచిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ బలోపేతమే లక్ష్యం గౌరు చరితరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డిని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూల్‌లోని ఆమె నివాసానికి వెళ్లిన ఆయన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడంలో గౌరు చరితరెడ్డి నాయకత్వం కీలకమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేసి, టీడీపీని ప్రజల్లో మరింత విశ్వసనీయంగా నిలపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షురాలిగా గౌరు చరితరెడ్డికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

యర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య



**యర్రగొండపాలెం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో ఆదివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి నట్లు ఎస్సై పి. చౌడయ్య తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు సంబంధిత వాహనాలను ఈ చలానా తీశారు. కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతను కాపాడటం కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని చెప్పారు. ఎవరైనా మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవించి రహదారి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు.

## వెంకటేశ్వర ఆలయంలో వైభవపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు...



**రాజపేట డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి వెళ్లే యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామంలో గల కలియుగ ప్రత్యక్ష దైవం, భక్తుల పాలిట కొంగుబంగారం, కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఆదివారం నాడు పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పర్వం, మార్గాళి పరశురాల పటణం, శ్రీ గోదా రంగనాథ స్వామివారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష?వ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం మహిళలకు మంగళహారతిలో, భక్తులు గోవింద నామస్మరణలతో, భజనలతో పాశురాల పటణం చేస్తూ చేస్తూ, అసలు స్వామివారికి, అమ్మవార్లకు మంగళహారతులతో మంగళ నీరాజనాలు పాడుతూ, తులసి దళాలను సమర్పణ చేశారు. ధనుర్మాస వైభవాన్ని తిరుప్పావై ఆరవ పాశుర విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. ఆలయంలో అత్యంత వైభోగంగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## గ్రామాభివృద్ధికి చుక్కానిలాంటివారు సర్పంచ్...!

అందర్నీ కలుపుకుంటూ సర్పంచి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి అండగా ఉండాలి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి

నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్





**మునుగోడు నియోజకవర్గం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందనలు తెలిపారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో నూతన సర్పంచుల, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ని నారాయణ పూర్, చౌటుప్పల్ మండలాల గెలిచిన గ్రామ సర్పంచులను, వార్డ్ మెంబెర్ లను ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.. గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం అంతా కోలహలంగా మారింది ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నాయకులు ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు...

# కన్నడపై కమల్ వ్యాఖ్యలు సబబేనా




సినీ నటుడు కమల్ హాసన్ ఇటీవల చెన్నైలో ఒక సినిమా వేడుకలో మాట్లాడుతూ కన్నడకు తమిళ భాష జన్మనిచ్చిందని చేసిన వ్యాఖ్య కన్నడనాట ఆగ్రహావేశాలు రేకెత్తించింది. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలోని పలు పోలీస్ స్టేషన్లలో కమల్‌పై కేసులు నమోదైనాయి. కన్నడ భాషకు 2,500 ఏళ్ల చరిత్ర ఉందనీ, తమిళభాష కన్నడానికి జన్మనివ్వటం ఏమిటని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మొదలు అంతా ఆగ్రహించారు. జూన్ 5న విడుదల కానున్న కమల్ హాసన్ తాజాచిత్రం 'థగ్ లైఫ్ 'ప్రదర్శనలకు కర్ణాటకలో ఆటంకం ఏర్పడింది. ఇందుకు స్పందనగా కమల్ మాట్లాడుతూ చరిత్రకారుల ద్వారా తాను తెలుసుకున్న చరిత్రనే ప్రేమతో చెప్పాను తప్ప తనకు వేరే ఉద్దేశమే లేదన్నారు. తన వ్యాఖ్యను ఉపసంహరించుకోవడంగానీ క్షమాపణలు చెప్పడం కానీ చేయబోనని, ఈ విషయాన్ని చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలకు వదిలేద్దామనీ కమల్ అన్నారు.

కమల్ వ్యాఖ్య బాగోగులేమిటో చూద్దాం. దక్షిణాది భాషలైన తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద మొదలైన భాషలను ద్రావిడ భాషా కుటుంబంగా వ్యవహరిస్తారు. అతి ప్రాచీనమైన ఈ ద్రావిడ భాషలలో ఏది అత్యంత ప్రాచీన భాష అనే విషయం పరిశీలించే ముందు అసలు ద్రావిడులు అంటే ఎవరు? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అనేది చూడాలి. ద్రావిడులు ఆర్యులకన్నా ముందు అప్పటి భారతదేశంలో నివసించినవారు. వారు నవీన శిలాయుగంలో నెగ్రిటో, ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతుల తరువాత భారతదేశానికి వచ్చి స్థిరపడిన మెడిటరేనియన్ జాతివారని చరిత్ర పరిశోధకుల నిర్ధారణ. ఈ జాతివారు మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి వాయవ్య భారతదేశం మీదుగా నాటి భారతదేశంలో ప్రవేశించారని కొందరు పరిశోధకులు భావించారు. ఇందుకు ఆధారంగా వారు నేటి పాకిస్థాన్‌లో ఉన్న బలూచిస్థాన్‌లోని బ్రాహుయిస్థాన్ ప్రజలు బ్రాహుయి అనే ద్రావిడ భాషను మాట్లాడుతూ ఉండటాన్ని పేర్కొన్నారు. ద్రావిడ భాషలు మాట్లాడే మిగతా దక్షిణ భారతదేశం నుంచి 1500 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ ప్రజలు ద్రావిడ భాష అయినట్టి బ్రాహుయిని నేటికీ మాట్లాడుతూ ఉండటాన్ని బట్టి, సామాన్య శకపూర్వం (అంటే ) 3,000 సంవత్సరానికి పూర్వమే మధ్యధరా సముద్ర ప్రాంతంనుంచి వలస వస్తూ కొందరు ద్రావిడ జాతీయులు అక్కడ స్థిరపడి ఉంటారనే నిర్ధారణకు వచ్చారు. దక్షిణ ఆసియా భాషలపై విశేష పరిశోధనలు చేసిన ఎలీనా బషీర్, భద్రిరాజు కృష్ణమూర్తి వంటి వారి గ్రంథాలు ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి. మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి ద్రావిడులు సముద్రమార్గాన దక్షిణ భారతదేశానికి వచ్చి స్థిరపడి, ఆ తరువాత క్రమంగా ఉత్తర భారతదేశానికి కూడా వ్యాపించి ఉంటారని ఇంకొందరి భావన. ఏది ఏమైనా ద్రావిడులంతా మౌలికంగా నవీన శిలాయుగంలో %దీజఖు% 3,000 ప్రాంతంలో మధ్యధరా సముద్రం, పశ్చిమ ఆసియాలోని ఇరాన్ ప్రాంతం నుంచి వలస వచ్చిన వ్యవసాయ సంస్కృతి నిర్మాతలనే విషయాన్ని దాదాపుగా చరిత్రకారులందరూ అంగీకరిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతపు తవ్వకాలలో ప్రత్యేకించి క్రీటు దీవిలో లభించిన క్రీటన్ జ్యూస్ విగ్రహాలు ద్రావిడులు పూజించే పిళ్ళార్ (వినాయక) విగ్రహాలకు మూలరూపాలని పరిశోధకులు తేల్చారు. నేటి టర్కీలో అంతర్భాగమైన అనటోలియాలోని లికియా లోని దిర్మిల్ ప్రాంతాన్ని అనాదిగా లికియన్లు త్రిమిలి అని పిలుస్తారనీ, దానినే బాబిలోనియన్లు తర్మిలా (%ఖుతీఎఱశ్రీఖు%) అనీ, గ్రీకులు తర్మిలే అనీ పిలుస్తారనీ 'త్రిమిలి' శబ్దమే తమిళ, ద్రవిడ శబ్దాలకు మూలమని భాషావేత్తల నిర్ధారణ.

ప్రతి భాష ఏదో ఒక చారిత్రక దశలో తప్పక ఏదో మరొక భాష నుంచి వేరై ఉంటుంది. ఏ భాషా వేరుగా పుట్టింది మాత్రం కాదనేది గమనార్హం. అసలు ద్రావిడ భాషలేవీ ఏర్పడక ముందుదైన ప్రాగ్ద్రావిడ భాష నుంచి ఈ ద్రావిడ భాషలన్నీ రూపొందాయని భాషావేత్తల అభిప్రాయం. అయితే ద్రావిడ భాషలన్నిట్లోకీ తమిళం అతి ప్రాచీనమైన భాష అనేదానికి ఎన్నో ఆధారాలున్నాయి. ఒక వాడుక భాషగా తమిళం సంస్కృతం కంటే కూడా ప్రాచీనమైనది. ఇక సాహిత్యాధారాల విషయం చూస్తే తమిళ సాహిత్యం %దీజఖు% మూడవ శతాబ్ది నుంచి లభిస్తూ ఉండగా సంస్కృత సాహిత్యం %దీజఖు% రెండవ శతాబ్ది నుంచి మాత్రమే లభిస్తున్నది. తమిళం నేటికీ ప్రజల వాడుక భాషగా కొనసాగుతూ ఉండగా, సంస్కృతం సామాన్య శక పూర్వం ఆరవ శతాబ్దిలోనే ప్రజల వాడుక నుంచి తప్పుకుని, కేవలం పండిత భాషగా మిగిలిపోయింది. సామాన్య శకం 850లకు చెందిన 'కవిరాజమార్గ' అనే గ్రంథం కన్నడ భాషలో ఇప్పటికీ లభిస్తున్న అతి ప్రాచీన సాహిత్యం. రాష్ట్రకూట పాలకుడైన మొదటి అమోఘవర్షుడు ఈ గ్రంథాన్ని తాను ఒక్కడే కానీ వేరొకరితో కలిసి గానీ రాసివుంటాడని పరిశోధకుల అభిప్రాయం. కన్నడ కవిత్వం, ఛందస్సు, వ్యాకరణం గురించి రాయబడిన అతి ప్రాచీన గ్రంథం ఇదే. 'కావ్యాదర్శమ్' అనే సంస్కృత గ్రంథానికి ఇది అనుకరణ అని పరిశీలకులు భావిస్తారు. ప్రాచీన కర్ణాటక చరిత్ర, నాటి ప్రజల భాషా సంస్కృతులు తెలుసుకోవాలంటే 'కవిరాజమార్గ' చదవాలి. జైన కవులు రాసిన కవితలే కన్నడ భాషలోని తొట్టతొలి కవితలు. పదవ శతాబ్దానికి చెందిన కన్నడ ఆదికవి పంప కన్నడ కవులలో ఆద్యుడు. ఆ జైన కవులు రాసిన రచనలన్నీ యథాతథంగా నేటికీ నిలిచివున్న కారణంగా అవి కన్నడ భాష ప్రాచీనతకు స్పష్టమైన ఆధారాలుగా ఉన్నాయి.

అలా తమిళ సాహిత్యం, కన్నడనాట జైన కవుల రచనలు నేటికీ యథాతథంగా లభిస్తున్న కారణంగా ఆ భాషల ప్రాచీనతకు అవి తిరుగులేని ఆధారాలుగా నిలుస్తున్నాయి. మన తెలుగునాట కడప జిల్లాలో లభించిన సామాన్యశకం 575 నాటి రేనాటి చోడ పాలకుడు ధనంజయుడి పూర్తి తెలుగు శాసనమే అతి ప్రాచీనమైనది. గుంటూరు జిల్లా భట్టిప్రోలులోని బౌద్ధ క్షేత్రంలో లభించిన సామాన్యశక పూర్వం 400 నాటి శాసనంలో కొన్ని తెలుగు పదాలు ఉన్నాయి. అలాగే ఏలూరు సమీపంలోని గుంటుపల్లి దగ్గర ఉన్న కంతంనేనివారి గూడెం, కృష్ణాజిల్లా నందిగామ సమీపంలోని గుమ్మడిదుర్రు, కృష్ణా జిల్లా దివిసీమలోని ఘంటసాల గ్రామంలోని బౌద్ధ క్షేత్రాలలో లభించిన శాసనాలలోనూ పలు తెలుగు పదాలున్నాయి. అయితే సంస్కృత మహాభారతాన్ని ఆంధ్రీకరించిన %జఖు% 11వ శతాబ్దానికి చెందిన నన్నయభట్టు తెలుగులో ఆదికవిగా భావించబడ్డాడు. అంతకు పూర్వపు సాహిత్యమేదీ తెలుగులో లభించకపోవడమే ఇందుకు కారణం. ప్రాచీన ఆంధ్రదేశం బౌద్ధ మతానికి పట్టుగొమ్మ. బౌద్ధులు తమ ధర్మ ప్రచారాన్ని స్థానిక భాషలలోనే చేసేవారు. ఆ కారణంగా బౌద్ధ ధర్మానికి సంబంధించిన ఎన్నో తెలుగు గ్రంథాలు ఒకప్పుడు ఉండే ఉంటాయి. అయితే ఆంధ్ర దేశంలో బౌద్ధం బలహీనపడిన దశలో మహాయాన తాంత్రిక శాఖ అయినట్టి వజ్రయానం పలు దురాచారాలకు లోనై ప్రజాభిమానం కోల్పోయింది. ఆ దశలో హైందవ పునరుజ్జీవనోద్యమంలో భాగంగా బౌద్ధ స్తూపాలు, చైత్యాలు విధ్వంసం చేయబడటమే కాదు, బౌద్ధ సాహిత్యం తగులబెట్టబడి ఉంటుందని చరిత్రకారుల అంచనా. అలా తెలుగు భాష ప్రాచీనతకు సాహిత్యాధారాలు లేకుండా పోయాయి. ఏమైనా తెలుగు భాష తమిళం కంటే ప్రాచీనమైనదని ఎవ్వరూ అనటం లేదు. కమల్ హాసన్ కన్నడ భాషను నిందించలేదు. కించపరచలేదు. కమల్ అభిప్రాయం నచ్చనివారు దానిని తగు ఆధారాలతో తిప్పికొట్టవచ్చు. అంతేకాని, రాజకీయ ప్రయోజనాలు ఆశించి, రెండు రాష్ట్రాలలో భావోద్వేగాలు రెచ్చగొట్టేవారి దుశ్చర్యలు కూడనివి.

మరో ముఖ్యమైన విషయం. త్రిమిలి శబ్దం నుంచే తమిళ, ద్రమిల, ద్రవిడ శబ్దాలు రూపొందాయని పరిశోధనలు రుజువుపరచాయి. మధ్యధరా సముద్రంలోని క్రీటు దీవి, త్రిమిలి ప్రాంతం నుంచి వలసవచ్చి భారతదేశంలో స్థిరపడిన మెడిటరేనియన్లను అందుకే ద్రావిడులు అన్నారు. ద్రావిడ శబ్దం తమిళ శబ్దానికి పర్యాయపదంగా స్థిరపడింది. తమిళుల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీల పేరులో ద్రావిడ శబ్దం అందుకే ఉంది. ద్రావిడ భాషా కుటుంబంగా ఉన్న తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద వంటి భాషలలో తమిళ భాష అత్యంత ప్రాచీనమైనదని ఇప్పటికి లభించిన సాహిత్య, శాసనాధారాలవల్ల రుజువైంది. తమిళ భాష నుంచే మిగిలిన ద్రావిడ భాషలు ఉద్భవించాయా? లేదా? అవి మొదటి నుంచీ వేరే భాషలుగానే ఉంటూ వచ్చాయా? అనే విషయం తగు శాస్త్రీయ ఆధారాలతో చేయాల్సిన విద్యావిషయకమైన చర్చ. అంతేగానీ, భాషా జాతుల మధ్య ద్వేషాలకు దారితీసేందుకు ఎవరు ప్రయత్నించినా వారు దేశ సమగ్రతకూ, సామరస్యానికీ హాని కలిగించినట్లే, అది రాజ్యాంగ విరుద్ధమైన చర్యే.

# ఈ ఏడాది నినాదం ప్లాస్టిక్‌ను అంతం చేద్దాం

ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోంది. నేల, చెరువులు, నదులు, సముద్రాలన్నింటినీ ఇది కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.1 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 కల్లా 2.9 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సముద్రంలోకి చేరే ప్రమాదముంది. కోయంబత్తూరు దగ్గర్లోని భారతీయార్ యూనివర్సిటీకి సమీపంలో 'మరుదామలై' అటవీప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో ఇటీవల ఓ ఏనుగు మృతి చెందింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ ఏనుగు కడుపులో 15 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్లు గుర్తించారు! సందర్శకుల ద్వారా అటవీప్రాంతంలోకి కూడా ప్లాస్టిక్ భూతం ఇంతగా చేరిపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏనుగులే కాదు నిత్యం ఎన్నో జీవరాసులు ఈ ప్లాస్టిక్ భూతానికి బలవుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో వాటిల్లబోయే ప్రమాదాలకు ఈ ఘటనలను ముందస్తు హెచ్చరికగా భావించాలి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోంది. కొన్నేళ్ల క్రితం ప్లాస్టిక్ ఉత్పత్తి ఏడాదికి 20లక్షల టన్నులు ఉండగా 2019లో ఇది 45 కోట్ల టన్నులకు పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే 2060 నాటికి మూడింతలు పెరిగే ప్రమాదముంది. ఈ కాలుష్య కట్టడికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలి. ఆ వ్యర్థాలను పునర్వినియోగించే దిశగా అడుగులు వేయాలి. ప్రస్తుతం పది శాతం కంటే తక్కువగానే ప్లాస్టిక్ పునర్వినియోగం జరుగుతోంది. దీన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఇప్పటికే భూమ్మీద 600 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయని లాన్సెట్ పత్రిక ఓ అధ్యయనంలో వెల్లడించింది. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జల వనరుల్లో చేరుతుండడం అతి పెద్ద సమస్యగా మారింది. అక్కడ అవి సూక్ష్మ రేణువులుగా విచ్ఛిన్నమవుతున్నాయి. వాటిలోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తున్నాయి. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్, మధుమేహం, సంతానలేమి వంటి ఇతర సమస్యలకు దారి తీస్తున్నాయంటున్నారు వైద్య నిపుణులు. ప్రపంచంలో ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో 5.2 కోట్ల టన్నులకు పైగా బహిరంగ ప్రదేశాలలో కాల్చివేస్తున్నారు. ఆ సమయంలో విడుదలయ్యే విష వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి జీవుల్లో అనేక రుగ్మతలకు కారణమవుతున్నాయి. ఓ సర్వే ప్రకారం గాలి ద్వారా మనం నిత్యం 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులని పీలుస్తున్నాం. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా కొన్ని దేశాల్లోని కార్పొరేట్ సంస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకూడదు అనుకుంటే.. దాని జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం' అనే నినాదంతో అడుగులు వేస్తున్నాయి. యూకేలో ఇప్పటికే పలు సూపర్ మార్కెట్లు కూల్‌డ్రింక్ టిన్స్, గ్రీటింగ్ కార్డ్స్, బెడ్‌షీట్స్ వంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం మానేశాయి. ఉత్తర అమెరికాలోని వాల్‌మార్ట్ షాపింగ్‌మాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించారు. స్వీడన్‌కు చెందిన ఐసీఏ రిటైల్ సంస్థ పండ్లు, కూరగాయలపై బ్రాండ్ల పేర్లను లేజర్‌తో ముద్రించే ప్రయత్నం చేస్తోంది. యూనీలివర్, జాన్సన్ వంటి సంస్థలు టూత్‌పేస్ట్, డిటర్జెంట్లను మందుబిళ్ళల రూపంలో తయారుచేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అమెరికాలో పాల పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా సీసాలు, జగ్గుల్లో విక్రయించే విధానం ఇప్పటికే మొదలైంది. ఇది అన్ని దేశాలూ ఆచరించదగిన శుభపరిణామం. అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలి. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర



ప్రత్యామ్నాయాలు వాడాలి. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను- తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మార్పు రావాలి. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి. తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సహించాలి. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా. ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. యువత కూడా రీసైక్లింగ్ రంగంలోకి అడుగుపెట్టాలి. ప్రభుత్వాలు ఆ దిశగా అంకుర పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కులగణన ఎలా జరగాలి




కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ అలా చేయబోమని, ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామనీ చెప్పి, ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సెస్ రిపోర్టు కూడా బయటపెట్టలేదు. తర్వాత ఆ సెన్సెస్‌లో తప్పులున్నాయని చేతులు దులుపుకుని, రిపోర్ట్‌ను బుట్టదాఖలు చేసింది. అలా ఐదువేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఈసారైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను చిత్తశుద్ధితో చేయాలి. వీరికి ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ తప్పుల తడకగా మారింది. 2) కులగణన జనగణనలో అంతర్భాగం కావాలి. దీని కొరకు సెపరేట్ ఫారం ఉండకూడదు. ఉంటే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. 3) ఈ సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే గాక, అన్ని కులాల లెక్కలు తీయాలి. అదే విధంగా ముస్లింలలో, క్రిస్టియన్స్‌లో ఉన్న కులాల లెక్కలు కూడా గణించాలి. 4) ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాలి. లేదంటే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు, కొన్ని ప్రాంతాల్లో ధోబి అంటారు. ముస్లిం, క్రిస్టియన్ మతాలలోని కులాల క్రోడీకరణ జరగాలి. 5) ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారంలో కాలం నెంబర్ 8లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టీ అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%లో తెగ వివరాలు చెప్పాలి. ఇక్కడ బీసీ లేదా ఓబీసీ అనే కాలమ్ సృష్టించాలి.రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 3421 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్‌ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రాలు ఆర్టికల్ 3423 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చు. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టులు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి. అక్కడ కూడా కింద కులాల లిస్ట్ కోడ్ నంబర్లతో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలమ్స్ సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. 6) ప్రస్తుత సెన్సెస్ ఫార్మేట్‌లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైన డాటా పెద్దగా సేకరించడం లేదు. కేవలం కుల డాటా సేకరించి భూమి, ఆర్థిక వివరాల డాటా సేకరించకపోతే బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం తేటతెల్లం కాదు. కాబట్టి సెన్సెస్ కాలమ్స్ కొన్ని పెంచాలి. అదేవిధంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్స్ సమాచారాన్ని కూడా సేకరించాలి. 7) ఈ సెన్సెస్‌ను జాతీయ జనాభా రిజిస్టర్‌కు లింక్ చేయకుండా ఉంటే మంచిది. లేనట్టయితే అనవసర రాజకీయాలకు దారితీసి డాటా సమగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. 8) సెన్సెస్‌లో డాటా సేకరణ డిజిటల్‌గాను, మాన్యువల్‌గాను కూడా జరగాలి. కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ తక్కువ కాబట్టి మాన్యువల్ సెన్సెస్ ఉపయుక్తం. 9) సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలి. అది వ్యక్తి ప్రైవసీకి భంగం కలగకుండా భద్రపరచాలి. 10) సెన్సెస్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతుంది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతుంది కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. అదేవిధంగా ఒక స్వతంత్ర సెన్సెస్ కమిషన్ వేసి ప్రజాభిప్రాయం ద్వారా ఫార్మేట్స్‌ను రూపొందించి చట్టంలో కావాల్సిన మార్పులు చేర్పులు చేసి ఈ కులగణనను చేయాలి. 11) భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలలో కూడా ఓబీసీ కాలమ్స్ చేర్చి వివరాలు సేకరించాలి. 12) కేంద్ర ప్రభుత్వం కులగణన షెడ్యూల్‌కు ఎంతోముందునుంచే తగు ప్రచారాన్ని కల్పించాలి, ప్రజలను సమాయత్త పరచాలి. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవికత. కులం ఎక్కడ ఉందో అక్కడ వివక్ష కూడా ఉంటుంది. అందుకే ఈ కులగణన ఒక రోగ నిర్ధారణ పరికరం. రోగం సరిగా తేలితే అప్పుడు చికిత్స సులభం. కాబట్టి ఈ ప్రక్రియ మొత్తం పారదర్శక విధానాలతో జరగాలి. భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా, మానవ అభివృద్ధి సూచీలో 130వ ర్యాంకులోనే మిగిలిపోయింది. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో, ముఖ్యంగా విద్యా ఆరోగ్యాలలో మన స్థానాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించే అధికారులు వీరే....

**రాజపేట డిసెంబర్ 21.(అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా రాజపేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో ప్రమాణం చేయించే అధికారుల జాబితాను ఆదివారం నాడు అధికారులు ప్రకటించారు. మండలంలోని వసంతపురం గ్రామానికి బాధిని వెంకటరమణ, బేగంపేట గ్రామానికి గొల్లపల్లి పద్మజ, బొద్దుగుల గ్రామానికి ఇంద్రకార్ అనిత, బూరుగుపల్లి గ్రామానికి అల్లం ఎన్నారెడ్డి, చల్లూరు గ్రామానికి బాధిని వెంకటరమణ, ధోతి వెంకటాపూర్ గ్రామానికి భరత్ కుమార్, జాల గ్రామానికి షేరి వెంకటేశ్వర రెడ్డి, కాల్వపల్లి గ్రామానికి ఆవుల కిషన్, కొండేటి చెరువు గ్రామానికి నరసింహ, గుర్రారం గ్రామానికి పరుచూరి సాయి చైతన్య, లక్ష్మక్క పల్లి గ్రామానికి కటకం భాస్కర్, మల్ల గూడెం గ్రామానికి ఎండి ఖలీల్ అహ్మద్, నర్సాపూర్ గ్రామానికి ఆవుల కిషన్, నమిల గ్రామానికి మెరిగ భరత్ కుమార్, న్యూ జాల గ్రామానికి షేరి వెంకటరెడ్డి, పాముకుంట గ్రామానికి ఎండి ఖలీల్ అహ్మద్, పారుపల్లి గ్రామానికి ఇంద్రకర అనిత, పుట్టగూడెం గ్రామానికి నరసింహ, రఘునాథపూర్ గ్రామానికి కె నాగవేణి, రాజపేట గ్రామానికి ఆవుల కిషన్, రేణిగుంట గ్రామానికి గొల్లపల్లి పద్మజ, బంగారం గ్రామానికి షేరి వెంకట్ రెడ్డి, సోమవారం గ్రామానికి కటకం భాస్కర్లు హాజరై గ్రామపంచాయతీ నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహిస్తారని అధికారులు ప్రకటించారు....

## ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడమే లక్ష్యంగా విద్యార్థులకు బహుమతులు...!

సర్పంచ్ - గిరి కరుణాకర్ గౌడ్

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**చండూరు మండలం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొండాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రకటించడం జరిగింది,అదే విధంగా 7వ తరగతిలో మొదటి ర్యాంక్ వచ్చిన వారికి, 5016/ రూపాయలు,సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000/ రూపాయలు,6వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 3016/ రూపాయలు, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000/ రూపాయలు, 5వ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 2016/ రూపాయలు, సెకండ్ ర్యాంక్ వచ్చిన వారికి 1000/ రూపాయలు బహుమానంగా ప్రకటించడం జరిగింది,అదే విధంగా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి నోట్ బుక్ లు పంపిణీ చేస్తానని ప్రకటించడం జరిగింది,సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## మేడారం జాతరకు రాష్ట్రపతికి ఆహ్వానం....



**హైదరాబాద్ డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు నాలుగు రోజులపాటు మేడారం జాతర నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు రాష్ట్రపతి ద్రౌపది మురుమును ప్రభుత్వం ఆహ్వానించాలని నిర?యించింది. శీతాకాలం విడిది కోసం మురుము ప్రస్తుతం హైదరాబాద్ లోని బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయంలో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్ లు రాష్ట్రపతి ద్రౌపది మురుమును కలిసి జాతరకు ఆహ్వానించనున్నారు. మరోవైపు మేడారం గద్దెల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు....

## రాష్ట్రపతిని కలిసిన బండ్రు....



**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది మురము తెలంగాణ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్లోని బొల్లారంలో గల రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన ఆతిథ్య ఏట్ హోమ్ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ పాల్గొని, ద్రౌపది మురుముతో కాసేపు గడిపారు....

## ఎంపీ చామలను కలిసిన పలువురు...




**ఆలేరు డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, ప్రముఖ పాత్రికేయులు పాపకారి మాధవరెడ్డి, అన్ రెడ్డి రఘుపతి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, కొలనుపాక గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు అనంతుల సోమి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదే సోమిరెడ్డి, గాండ్ల రాజయ్య, ధర్మ అనంతరెడ్డి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు దూడల బాగయ్య గౌడ్, బిసి పొలిటికల్ ఫ్రంట్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోల విక్రమ్ గౌడ్, ఆలేటి ధర్మారెడ్డి, ఉమ్మడిపల్లి నరసింహులు గౌడ్, కోటగిరి సత్యం గౌడ్, మాసాపేట సుభాష్ గౌడ్, ఆరుట్ల సుకృత్ రెడ్డిలు రాఘవపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరే ప్రశాంత్ నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొలనుపాక గ్రామం నుండి మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి వెళ్లే దారిలోని వాగుపై మినీ బ్రిడ్జి నిర్మాణం చేయాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.....

## ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన ముదిరాజ్ సంఘం సభ్యులు.



**యాదగిరిగుట్ట డిసెంబర్ 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ భవన్ కు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి హర్షిస్తూ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు చాపను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

## వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలి...!

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం మెరుగుపడుతుంది

గ్రామీణ ప్రాంతాల్లో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఫౌండేషన్ తరపున సహకరిస్తాం

క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్




**నల్గొండ పట్టణం డిసెంబర్ 21 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ ప్రీమియర్ లీగ్ -6 (%చీూ%-6) క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...మొదటి బహుమతి ద్వితీయ బహుమతి సాధించిన క్రీడాకారులకు నగదు చెక్కుతోపాటు ట్రోఫీలను అందజేశారు.. ఇటువంటి టోర్నమెంటును రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలో కూడా నిర్వహిస్తామని, గ్రామీణ ప్రాంతాలలో టాలెంట్ ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారిని రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున సహకరిస్తామని అన్నారు...నల్గొండ జిల్లా కేంద్రంలో క్రికెట్ ఫుట్బాల్ లాంటి ఆటలు ఆడడానికి పది ఎకరాల స్థలంలో నూతన హంగులతో స్టేడియం ఏర్పాటు చేసుకొని సామర్థ్యం ఉన్న క్రీడాకారులను తయారు చేసుకోవాలని అన్నారు... నూతన స్టేడియం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు..వయసు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడటం వల్ల శారీరక సామర్థ్యం మెరుగవుతుందని అన్నారు. ఈ మైదానంలో క్రికెట్ ఆటను చూస్తుంటే చిన్ననాటి మేము ఆడిన ఆటలు గుర్తుకొస్తున్నాయని ప్రతి ఒక్కరికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు..ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్పీ శరత్చంద్ర పవార్, నల్గొండ మున్సిపాలిటీ తాజా మాజీ చైర్ పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు...